RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 50, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 23 - మే - 2026 , వెల రూ.5/-

## బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా కేటీఆర్ విమర్శలు



- బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం
- ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా

హైదరాబాద్: బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని మిగతా..2లో

# అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్,స్కిల్డ్, హైస్కిల్డ్‌గా కార్మికుల విభజన

### కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా వేతనాల ఖరారు

- ★కార్మికుల కనీస వేతనాల పెంపు.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి
- ★కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి
- ★గల్ఫ్ కార్మికులకు సంబంధించి మంచి పాలసీతో వస్తామని వెల్లడి



హైదరాబాద్: రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించి వారు పనిచేసే గ్రామీణ/పట్టణ ప్రాంతాల ఆధారంగా వారి వేతనాలను సవరించింది. జూన్ 1 నుంచి ఈ కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. మిగతా..2లో

## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల..



- ఏపీలో ఖాళీ అవుతున్న 4 రాజ్యసభ స్థానాలు!
- జూన్, జులై నెలల్లో ముగియనున్న 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం
- జూన్ 18న పోలింగ్.. అదే రోజున ఫలితాలు
- ఏపీలో 4 స్థానాలు కూటమి ఖాతాలోకి వెళ్లడం లాంఛనమే

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

### రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం




అమరావతి: రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. మిగతా..2లో

## రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే 600 మెగావాట్ల ప్రాజెక్టు పూర్తి



అమరావతి: ఒక ప్రాజెక్టు ప్రారంభమవ్వడమంటే కేవలం రిబ్బన్ కటింగ్ కాదని, అది దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణల కలయిక అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం

## పాస్టర్ అభినయ్ దర్శన్ వెనుక రాజకీయ కుట్ర హోం మంత్రి అనిత



- కడప జిల్లాకు చెందిన అభినయ్ కు అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందన్న అనిత

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం ఫార్మా సిటీని మళ్లీ పునరుద్ధరిస్తామని వెల్లడి



- అమెరికా పర్యటనలో వ్యాఖ్యలు
- 16 వేల ఎకరాల భూసేకరణ పూర్తైందని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన మిగతా..2లో

## దేశం కష్టాల్లో ఉంది.. సీఎంలతో సమావేశం జరపండి

- ప్రధాని మోదీకి కమల్ హాసన్ విజ్ఞప్తి
- ఇరాన్ యుద్ధ ప్రభావంపై సీఎంలతో జాతీయ సదస్సు జరపాలని ప్రధానికి కమల్ విజ్ఞప్తి
- పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రాల వ్యాట్ తగ్గించాలని కీలక సూచన
- ఇంధన పొదుపుపై ప్రధాని మోదీ పిలుపును సమర్థించిన నటుడు
- రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాలే ముఖ్యమని వ్యాఖ్య
- ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా బాధ్యత పంచుకోవాలని పిలుపు



ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నుంచి సామాన్య ప్రజలను కాపాడేందుకు జాతీయ స్థాయిలో ఒక సమన్వయ యంత్రాంగాన్ని రూపొందించాలని నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ మిగతా..2లో

## భారాస సభ్యత్వ నమోదుకు ఇన్‌ఛార్జులు

### హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో డిజిటల్ శిక్షణ



హైదరాబాద్: భారాస పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా.. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ 119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జులతో పాటు.. ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఐటీ నిపుణులకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో డిజిటల్ శిక్షణ ఇస్తారు. అనంతరం.. వీరు భారాస పార్టీ జిల్లా కార్యాలయాల్లో ఇప్పటికే నియమితులైన పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ఆయా నియోజకవర్గంలో ఉన్న బూత్‌ల సంఖ్యను బట్టి.. బూత్‌కు ఇద్దరికి చొప్పున వారం రోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ మొత్తం డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన వెంటనే.. సభ్యత్వ నమోదు తేదీని ప్రకటిస్తారు. అదే రోజు పార్టీ అధినేత కేసీఆర్ సహా పార్టీ ముఖ్యులంతా సభ్యత్వ పునరు టద్ధరణ కార్యక్రమంలో పాల్గొంటారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల కమిటీలకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తారు.

# మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

### వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క

- సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత
- హైదరాబాద్: వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు



హైదరాబాద్: మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.



## లోక్ సభ సీట్లపై నారా లోకేష్..వర్సెస్ షర్మిల

### సమాఖ్య స్ఫూర్తిని వదిలి టీడీపీ ఇప్పుడు బీజేపీని సమర్థిస్తోందని విమర్శ

- నియోజకవర్గాల పునర్విభజనపై లోకేష్ గందరగోళం సృష్టిస్తున్నారని షర్మిల విమర్శ
- జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించవద్దని కాంగ్రెస్ వాదన
- సీట్లు పెంచడం కాదు, పార్లమెంటులో సాపేక్ష ప్రాతినిధ్యమే కీలకమని స్పష్టీకరణ

అమరావతి: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. మిగతా..2లో




## తెలంగాణలో అంగన్‌వాడీ కొలువులు.. 15,982 పోస్టుల భర్తీకి సర్కార్ సన్నాహాలు

- మొత్తం ఖాళీల్లో 12,882 హెల్పర్, 3,100 టీచర్ పోస్టులు
- ఈ ఏడాదిలోనే కలెక్టర్ల ఆధ్వర్యంలో నియామక ప్రక్రియ ప్రారంభం
- త్వరలో విడుదల కానున్న నియామక మార్గదర్శకాలు

## ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

ఢిల్లీ: ఎవరెస్ట్ శిఖరంపై విషాదం చోటు చేసుకుంది. శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన తర్వాత, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వైపు తిరిగి వస్తుండగా ఇద్దరు భారతీయ పర్వతారోహకులు మరణించారు. పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఫీల్డ్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఖిమ్‌లాల్ గౌతమ్ మాట్లాడుతూ, ఎవరెస్ట్ అధిరోహణకు అనుమతులు ఉన్న 'పయనీర్ అడ్వెంచర్స్'కు చెందిన ఇద్దరు పర్వతారోహకులు బేస్‌కు తిరిగి వస్తుండగా కుప్పకూలిపోయారని చెప్పారు. మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరే గా గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. వారు కిందకు దిగుతున్న సమయంలో తీవ్రంగా అలసిపోయారని, రక్షించేందుకు గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. పర్వతం దిగుతున్న సమయంలో సందీప్ ఆరే అనే వ్యక్తి మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందం పర్వత శిఖరాన్ని చేరుకుని తిరిగి వస్తుండగా అరుణ్ కుమార్ తివారీ అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

## పేరెంట్స్ ఐఏఎస్‌లు అయ్యాక పిల్లలకు రిజర్వేషన్ ఎందుకు.. సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: రిజర్వేషన్ల ప్రయోజనాలు పొంది విద్యాపరంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలకు ఇంకా కోటా ఎందుకని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని 'క్రీమీ లేయర్' మినహాయింపులపై దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజంలో ఒకసారి ఆర్థిక, సామాజిక ఎదుగుదల వచ్చాక కూడా మళ్లీ రిజర్వేషన్లు కోరడాన్ని కోర్టు తప్పుబట్టింది. "తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులు అయితే, వారి పిల్లలకు ఇంకా రిజర్వేషన్లు ఎందుకు? విద్యాపరమైన, ఆర్థికపరమైన సాధికారత వచ్చినప్పుడు సమాజంలో హోదా దానంతట అదే మారుతుంది. ఒకసారి విద్య, ఆర్థిక ఎదుగుదల ద్వారా సామాజిక మార్పు వచ్చాక.. మళ్లీ వారి పిల్లలు కూడా రిజర్వేషన్లు కోరితే ఈ వ్యవస్థ నుంచి మనం ఎప్పటికీ బయటపడలేం. ఉన్నత స్థాయికి చేరిన వారిని కోటా ప్రయోజనాల నుంచి మినహాయిస్తూ ఇప్పటికే పలు ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. "విద్యార్థుల తల్లిదండ్రులు మంచి ఉద్యోగాల్లో ఉంటూ, మంచి ఆదాయం సంపాదిస్తున్నా.. వారి పిల్లలు మళ్లీ రిజర్వేషన్లు కావాలంటున్నారు. నిజానికి వారు రిజర్వేషన్ల పరిధి నుంచి బయటకు రావాలి. రిజర్వేషన్ల వల్ల ఒక తరం ఉన్నత స్థాయికి చేరుకున్నాక తదుపరి తరం అర్హతలపై కచ్చితంగా సమీక్ష జరగాలి. అప్పుడే సమాజంలో సమతుల్యత ఉంటుంది" అని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.

ఈడబ్ల్యూఎస్ కోటాపై వివరణ.. ఇదే సమయంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లపై కూడా కోర్టు మాట్లాడింది. "ఈడబ్ల్యూఎస్ కోటా అనేది కేవలం ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చేది. అందులో సామాజిక వెనుకబాటుతనం అనే కోణం ఉండదు" అని జస్టిస్ నాగరత్న వివరించారు. ఈ మొత్తం వ్యవహారంపై స్పందించాల్సిందిగా కోరుతూ సుప్రీంకోర్టు సంబంధిత పక్షాలన్నింటికీ నోటీసులు జారీ చేసింది.

## ప్రభుత్వ ఖజానాకు ఆర్బీఐ బూస్ట్.. రూ.3 లక్షల కోట్లకు పైగా మిగులు నిధులు?

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరోసారి భారీ కానుక అందించేందుకు సిద్ధమవుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వానికి బదిలీ చేయాల్సిన మిగులు నిధులపై (డివిడెండ్) తుది నిర్ణయం తీసుకునేందుకు ఆర్బీఐ సెంట్రల్ బోర్డు నేడు సమావేశమవుతోంది. ఈసారి డివిడెండ్ మొత్తం గత ఏడాది రికార్డును అధిగమించి రూ.3 లక్షల కోట్లకు పైగా ఉండవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇది ప్రభుత్వ ఆర్థిక నిర్వహణకు పెద్ద ఊరటనివ్వనుంది. గతేడాది ఆర్బీఐ రూ.2.68 లక్షల కోట్ల రికార్డు స్థాయి డివిడెండ్‌ను ప్రభుత్వానికి బదిలీ చేసింది. ఈసారి అంతకుమించి సుమారు రూ.2.8 లక్షల కోట్ల నుంచి రూ.3.3 లక్షల కోట్ల మధ్య డివిడెండ్ ఉండవచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎంకే గ్లోబల్ వంటి సంస్థలు అంచనా వేస్తున్నాయి. పన్నేతర ఆదాయం రూపంలో అందే ఈ భారీ మొత్తం, ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల నడుమ ప్రభుత్వానికి ఎంతగానో తోడ్పడనుంది. మార్కెట్ నుంచి అదనపు రుణాలు సమీకరించాల్సిన అవసరం లేకుండా ఆర్థిక లోటును అదుపులో ఉంచేందుకు ఇది కీలకం కానుంది. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వ రంగ సంస్థల నుంచి, ఆర్బీఐ నుంచి డివిడెండ్ల రూపంలో రూ.3.16 లక్షల కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈసారి అధిక డివిడెండ్‌కు ప్రధాన కారణం 'కంటింజెన్సీ రిస్క్ బఫర్' (సీఆర్‌బీ)ను తగ్గించే అవకాశం ఉండటమేనని విశ్లేషకులు చెబుతున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకనమిస్ట్ మదన్ సబ్నవిస్ మాట్లాడుతూ.. "గతేడాది విదేశీ మారక నిల్వల వినియోగం ద్వారా వచ్చిన అధిక ఆదాయం వల్ల డివిడెండ్ పెరిగింది. కానీ ఈసారి సీఆర్‌బీని తగ్గించడం ద్వారా మిగులు నిధులు పెరిగే అవకాశం ఉంది. ఈసారి డివిడెండ్ రూ.3-3.2 లక్షల కోట్ల మధ్య ఉండొచ్చు" అని వివరించారు. ఆర్బీఐ ఎకనమిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. కంటింజెన్సీ రిస్క్ బఫర్‌ను 4.5 శాతం నుంచి 7.5 శాతం మధ్యలో నిర్వహించాలి. ప్రస్తుతం ఇది గరిష్ఠ స్థాయి అయిన 7.5 శాతం వద్ద ఉంది. దీనిని స్వల్పంగా 7 శాతానికి తగ్గించినా కూడా ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు భారీగా నిధులు అందుబాటులోకి వస్తాయి. "అధిక వడ్డీ ఆదాయం, బఫర్ అవసరాలు తగ్గడం వంటి కారణాలు ఈసారి అధిక చెల్లింపులకు మద్దతుగా నిలుస్తాయి" అని ఎంకే గ్లోబల్ చీఫ్ ఎకనమిస్ట్ మాధవి అరోరా పేర్కొన్నారు. నేటి సమావేశం తర్వాత వెలువడనున్న అధికారిక ప్రకటనతో ఈ విషయంపై స్పష్టత రానుంది.

## పాస్టర్ అభినయ్ దర్శన్ వెనుక రాజకీయ కుట్ర ....

అమరావతి: క్రైస్తవ మత ప్రచారకుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. అభినయ్ దర్శన్ వ్యవహారం వెనుక పెద్ద రాజకీయ కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ, దీనిపై పోలీసులు ఇప్పటికే లోతైన విచారణ జరుపుతున్నారని ఆమె వెల్లడించారు. రాజకీయ కుట్ర కోణం లేకపోతే కడప జిల్లాకు చెందిన అభినయ్ దర్శన్... అంతదూరంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను నమ్మించి ఆయన పాస్టర్ అవతారం ఎత్తారని ఆమె ఆరోపించారు. అక్కడ ఆయనపై ఎలాంటి దాడి జరగకపోయినా, జరిగినట్లుగా చిత్రీకరించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ డ్రామా వెనుక ఎవరెవరు ఉన్నారనేది పోలీసుల దర్యాప్తులో త్వరలోనే పూర్తిగా బయటపడుతుందని ఆమె స్పష్టం చేశారు. అభినయ్ దర్శన్‌పై గతంలోనే పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన నిరంతరం ప్రయత్నిస్తున్నారని హోం మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని ఎలాగైనా అప్రదిష్ఠ పాలుచేయాలనే దురుద్దేశంతోనే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారా అనే యాంగిల్‌లో కూడా విచారణ సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి నాటకాలు, కుట్రలు అస్సలు చెల్లవని, ఇలాంటి ఆలోచనలు ఇంకెవరికైనా ఉంటే తక్షణమే మానుకోవాలని ఆమె హితవు పలికారు. చట్టాన్ని అతిక్రమించి సమాజంలో అలజడులు సృష్టించాలని చూస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు అభినయ్ దర్శన్‌ను త్వరలోనే పోలీస్ కస్టడీలోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారిస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## తెలంగాణలో అంగన్‌వాడీ కొలువులు.. 15,982 పోస్టుల భర్తీకి సర్కార్ సన్నాహాలు

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేసేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. మొత్తం 15,982 టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీకి ఈ ఏడాదిలోనే నోటిఫికేషన్ జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలతో అంగన్‌వాడీ కేంద్రాల సేవలను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో 22.33 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 2025-26 నాటికి పదవీ విరమణలు, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా పదోన్నతులు రావడం, కొందరు ఇతర ప్రభుత్వ శాఖల్లో శాశ్వత ఉద్యోగాలు సాధించడం వంటి కారణాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. మొత్తం 15,982 పోస్టులలో 12,882 హెల్పర్ పోస్టులు, 3,100 టీచర్ పోస్టులు ఉన్నాయి. వీటికి అదనంగా కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నారు.

నియామక ప్రక్రియ ఇలా.. ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీనికి ముందుగా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ విద్యా అర్హతలు, ఎంపిక విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించనుంది. కొత్త నియామక విధానానికి ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే జిల్లాల వారీగా నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. స్థానిక మహిళలకు ఈ ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది.

కేవలం ఉద్యోగాల భర్తీకే పరిమితం కాకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా, 9,000 కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు, 7,700 కేంద్రాలకు మరుగుదొడ్లు, 5,000 కేంద్రాల్లో ఆర్వో ప్లాంట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అలాగే, వెయ్యి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి, 3,300 కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. ఈ భారీ నియామక ప్రక్రియతో అంగన్‌వాడీ సేవలు మరింత మెరుగుపడతాయని, నిరుద్యోగ మహిళలకు ఇది ఒక గొప్ప అవకాశమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల..

ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూన్, జులై నెలల్లో పదవీకాలం ముగియనున్న 10 రాష్ట్రాల్లోని మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 4 కీలక స్థానాలు కూడా ఉన్నాయి.

ఎన్నికల షెడ్యూల్:

నోటిఫికేషన్ విడుదల - జూన్ 1, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ - జూన్ 8, పోలింగ్, ఫలితాలు - జూన్ 18,

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ కానున్న 4 స్థానాలు ఇవే:

అయోధ్య రామిరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), పిల్లి సుభాష్ చంద్రబోస్ (వైఎస్ఆర్‌సీపీ), పరిమళ్ నత్వానీ(వైఎస్ఆర్‌సీపీ), సానా సతీష్ బాబు ( టీడీపీ - గత ఉపఎన్నికలో ఎన్నికయ్యారు). ప్రస్తుత అసెంబ్లీ సంఖ్యాబలం ప్రకారం ఏపీలోని ఈ నాలుగు స్థానాలూ కూటమి ఖాతాలోకి వెళ్లడం లాంఛనమే. కాకపోతే కూటమిలో సీట్ల సర్దుబాటు, ఎవరెవరికి ఎన్ని సీట్లు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విడతలో జాతీయ రాజకీయాల్లోని అత్యంత కీలక నేతల రాజ్యసభ పదవీకాలం ముగుస్తుండటంతో ఈ ఎన్నికలపై అందరి దృష్టి పడింది. కర్ణాటక (4 స్థానాలు): ఇక్కడి నుంచి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడల పదవీకాలం ముగియనుంది. మధ్యప్రదేశ్ (3 స్థానాలు): కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ పదవీకాలం ముగియనుంది. ఇతర రాష్ట్రాల ఖాళీల వివరాలు: గుజరాత్ (4), రాజస్థాన్ (3), జార్ఖండ్ (2), మణిపూర్ (1), మేఘాలయ (1), అరుణాచల్ ప్రదేశ్ (1), మిజోరాం (1). సరిగ్గా జూన్ 18న ఒకేరోజు పోలింగ్ జరిపి, అదే రోజు సాయంత్రం ఫలితాలను కూడా ఈసీ ప్రకటించనుంది.

## రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే 600 మెగావాట్ల ప్రాజెక్టు పూర్తి

మొదటి పేజి తరువాయి

కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3,000 కోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ (సాయిజూ) వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ, "మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు, నేను ఆత్మలతో మాట్లాడాను అంటే ఇప్పుడు నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్ అయితే... మీ బ్రాండ్ గొడ్డలి" అంటూ పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు

రికార్డు సమయంలో ఎస్ఏఈఎల్ ప్రాజెక్టు పూర్తి కావడం స్థానిక రైతుల, జమ్మలమడుగు యువత విజయమని లోకేష్ ప్రశంసించారు. "మీ సహకారం వల్లనే ఈ భారీ ప్రాజెక్టు కేవలం 11 నెలల్లో పూర్తయింది. ఈరోజు రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఇక్కడ మెగా సోలార్ పార్క్, అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో--ఎన్టీపీసీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులతో పాటు ఇప్పుడు ఎస్ఏఈఎల్ ను కూడా తీసుకువచ్చింది మనమే. కంపెనీలు తేవాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది బ్రాండ్ సీబీఎన్‌కే సాధ్యం" అని లోకేష్ అన్నారు.

విజయానికి మూడు సూత్రాలు

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన విజయవంతం కావడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది -- బ్రాండ్ సీబీఎన్. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకత్వం ఉండటంతో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూస్తున్నారు. రెండవది -- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. వేగంగా నిర్ణయాలు తీసుకుని, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం మా విధానం. ఈ ప్రాజెక్టే దానికి నిదర్శనం. మూడవది -- డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం

ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తున్నామని లోకేష్ తెలిపారు. "ఆధునిక ఆర్థిక వ్యవస్థకు ఆవిష్కరణలే కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్‌లను నిర్మిస్తున్నాయి" అని ఆయన వివరించారు.

### ఎస్ఏఈఎల్ తో తొలి పరిచయం

ఎస్ఏఈఎల్ సంస్థతో తన తొలి పరిచయాన్ని లోకేష్ గుర్తుచేసుకున్నారు. "ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సమావేశంలో ఎస్ఏఈఎల్ నాయకత్వాన్ని కలిశాను. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులపై వారికున్న ఉత్సాహం, దీర్ఘకాలిక ప్రణాళిక నన్ను ఆకర్షించింది. వారి తపనను నేను వెంటనే గ్రహించగలిగాను" అని ఆయన నాటి సంఘటనను వివరించారు.

### స్థానిక సమాజంతో మమేకం

పంజాబ్ కేంద్రంగా పనిచేసే ఒక కంపెనీ ఏపీలో విజయవంతం కాగలదా అనే సందేహం మొదట కలిగిందని, కానీ ఎస్ఏఈఎల్ బృందం క్షేత్రస్థాయిలో స్థానిక సమాజంతో మమేకమై పనిచేయడం చూశాక ఆ సందేహం తొలగిపోయిందని లోకేష్ అన్నారు. "వారు రైతులు, గ్రామస్థులు, అధికారులు, కార్మికులతో కలిసికట్టుగా పనిచేసి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టు విజయానికి కారణం," అని ఆయన ప్రశంసించారు.

రికార్డు వేగంతో ప్రాజెక్టు పూర్తి

సాయిజూ సంస్థ రూ.3,000 కోట్ల పెట్టుబడితో, 2,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టులను కేవలం 11 నెలల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించిందని లోకేష్ తెలిపారు. పంజాబ్, రాజస్థాన్‌లోని ఎస్ఏఈఎల్ సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అత్యాధునిక సోలార్ మాడ్యూళ్లను ఈ ప్రాజెక్టులో వినియోగించారు.

పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఎగుమతి

ఈ ఒక్క ప్రాజెక్టుతోనే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 ఏళ్ల ఒప్పందం ప్రకారం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జాతీయ గ్రిడ్‌కు సరఫరా చేస్తారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, దేశానికి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి ఏపీ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉంది," అని లోకేష్ స్పష్టం చేశారు. ఎస్ఏఈఎల్ బృందాన్ని ఉద్దేశించి "తుస్సీ కమాల్ కర్ దిట్టా... చక్ దే ఫట్టే!" అంటూ పంజాబీలో అభినందించారు.

### ఉపాధి, భవిష్యత్ భరోసా

ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే 1,000 మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించిందని, వీరిలో 80 శాతం స్థానికులేనని లోకేష్ చెప్పారు. 760 మంది రైతులకు దీర్ఘకాలిక లీజు ఒప్పందాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. వ్యవసాయ వ్యర్థాల నుంచి కూడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను ఎస్ఏఈఎల్ చేపడుతోందని, దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఎస్ఏఈఎల్ సంస్థకు ఎలాంటి మద్దతు కావాలన్నా తాను ఒక వాట్సాప్ కాల్ దూరంలోనే ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్ఏఈఎల్ కో-ఫౌండర్ సుఖ్ భీర్ సింగ్, సీఈవో లక్షిత్ ఆవ్లా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఇంఛార్జ్ భూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్,స్కిల్డ్,హైస్కిల్డ్‌గా కార్మికుల విభజన

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు గ్రామీణ, పట్టణ అనే రెండు జోన్లు ఉండగా, తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు (జోన్--1), మున్సిపాలిటీలు (జోన్--2), గ్రామీణ ప్రాంతాలు (జోన్--3) అనే మూడు జోన్ల ఆధారంగా వేతనాలను ఖరారు చేసింది. స్థానికంగా ఉండే ఇళ్ల అద్దెలు, నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలను పెంచింది. జోన్--1లో అన్‌స్కిల్డ్ కార్మికుల కనీస వేతనం రూ.12,750 నుంచి రూ.16 వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం రూ.13,592 నుంచి రూ.17 వేలకు, స్కిల్డ్ కార్మికుల వేతనం రూ.13,772 నుంచి రూ.18,500కు, హైస్కిల్డ్ కార్మికుల వేతనం రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచినట్టు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి.వివేక్‌తో కలిసి గురువారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్మిక వర్గానికి సీఎం ఈ తీపి కబురు వినిపించారు. వారికి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేషన్లలో ఇళ్ల అద్దెలు, ధరలు, ద్రవ్యోల్బణం ఎక్కువ కాబ ట్టి అక్కడ ఎక్కువ వేతనాలను, మున్సిపాలిటీల్లో కొంచెం తక్కువగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకొంచెం తక్కువగా వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. వేతనాల పెంపును మే డే రోజే ప్రకటిద్దామనుకున్నా కొందరి సూచనల కోసం ఆలస్యమైంది. కనీస వేతనాల పెంపు అమలు చేయని పరిశ్రమలపై కార్మిక శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారు. కార్మికశాఖ ను ఇంకా బలోపేతం చేస్తాం. ప్రభుత్వ ప్రోత్సాహకాలు తీసుకున్న పరిశ్రమల్లో 80% ఉద్యోగాలను స్థానికులకే ఇచ్చేలా నిబంధన పెట్టేందుకు అవకాశం ఉంది..' అని సీఎం అన్నారు. 'ఏఐ వచ్చాక వైట్ కాలర్ జాబ్ ఉద్యోగాలొచ్చే పరిస్థితీ, ఉద్యోగ భద్రతా లేదు. చాలా దేశాల్లో ఐటీ ఉద్యోగాలు పోతున్నాయి. అమెరికాలో కోట్లాది మంది ఐటీ రంగ ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి. వారు తిరిగి రాష్ట్రానికి వచ్చే పరిస్థితి ఉంది. సాఫ్ట్‌వేర్ చదివితే రూ.లక్ష ఉద్యోగం వస్తుందో రాదో తెలియదు కానీ సాంకేతిక నైపుణ్యంతో కూడిన చదువులతో రూ.2 లక్షల ఉద్యో గం వచ్చే అవకాశం ఉంది. బ్లూకాలర్ జాబ్స్‌కు ప్రపంచంలో విస్తృత డిమాండ్ ఉంది. ఈ ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేయ లేదు. సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకుంటే జర్మనీ, జపా న్, సౌత్ కొరియా, ఫిలిప్పీన్స్‌లో కొన్ని కోట్ల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయి. మీ దగ్గర నైపుణ్యం కలిగిన వారుంటే పంపాల ని ఈ దేశాలు మన ప్రభుత్వాన్ని అడుగుతున్నాయి. నర్సింగ్, సాంకేతిక రంగాల్లో ఎంత మందిని పంపిస్తారని అడుగుతున్నాయి. స్కిల్స్ వర్సిటీ, ఐటీసీల ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాలల అప్‌గ్రేడేషన్‌తో ప్రభుత్వం పూర్తిగా బ్లూకాలర్ ఉద్యోగాల మీద దృష్టి పెట్టింది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ)లో చేరితే నెలకు రూ.2 వేలు స్టైపెండ్ ఇస్తున్నాం. స్కిల్స్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్‌లో చేరేవారి కోసం కూడా మంచి ప్రతిపాదనతో ముందుకు వస్తాం. యువతకు జపనీస్, జర్మన్, కొరియన్ భాషలను నేర్పడానికి ఆయా దేశాలతో ఒప్పందాలు చేసుకున్నాం. జర్మనీ, చైనా, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్‌లో 80 శాతం మందికి ఆంగ్లం రాదు. సాంకేతిక నైపుణ్యంతో ప్రపంచాన్ని శాసిస్తున్నారు. ప్రపంచ అవసరాలన్నీ ఈ నాలుగైదు దేశాలే తీరుస్తున్నాయి. ఈ దేశాలకు ప్రత్యామ్నాయంగా తెలంగాణను తీర్చిదిద్దాలని మా ప్రయత్నం. ఏఐ తుపాన్‌లో అమెరికానే కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. బ్లూ కాలర్ స్కిల్ నేర్చుకుంటే 100 శాతం జీవిత భద్రత ఉంటుంది..'అని రేవంత్ అన్నారు.

## లోక్ సభ సీట్లపై నారా లోకేష్..వర్సెస్ షర్మిల

జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసి, మెరుగైన మానవాభివృద్ధి సూచికలను సాధించిన దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించకూడదన్నదే తమ పార్టీ స్పష్టమైన వైఖరి అని ఆమె పునరుద్ఘాటించారు. కేవలం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు రక్షణ లభించదని, పార్లమెంటులో వాటి సాపేక్ష ప్రాతినిధ్యం, రాజకీయ పలుకుబడి తగ్గకుండా చూడటమే అసలైన సవాల్ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత పి.చిదంబరం ట్వీట్ కు బదులిస్తూ నారా లోకేష్ చేసిన పోస్ట్ పై షర్మిల ఈ విధంగా స్పందించారు. ఈ అంశంపై శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "దక్షిణాది రాష్ట్రాల గొంతుకను తగ్గించే ఎలాంటి పునర్విభజన ప్రక్రియనైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. దీనిపై తిరుగులేని రాజ్యాంగ హామీ ఉండాలని మేం డిమాండ్ చేశాం. ఆర్టికల్ 81 ప్రకారం చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు సంఖ్యాపరంగా సీట్లు పెరిగినా, అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య బలం, నిర్ణయాధికారం తగ్గిపోయే ప్రమాదం ఉంది," అని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ సమస్యకు ప్రత్యామ్నాయాలను అన్వేషించడంలో విఫలమైందని ఆమె ఆరోపించారు. "రాజ్యాంగ నిపుణులు సూచించినట్లుగా స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు మరిన్ని ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వడం, వికేంద్రీకరణను ప్రోత్సహించడం వంటి మార్గాలను కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. కేవలం లోక్‌సభ సీట్లను పెంచడమే ఏకైక పరిష్కారంగా చూపింది," అని ఆమె పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల రోజుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ఇప్పటికే జాతీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల వాణిని అణచివేస్తున్నారని షర్మిల విమర్శించారు. "సమాఖ్య సమతౌల్యాన్ని, పార్లమెంటరీ పనితీరును కాపాడకుండా సభను విస్తరిస్తే, వ్యక్తిగత ప్రాతినిధ్యం, అర్థవంతమైన చర్చ మరింత బలహీనపడతాయి. దక్షిణాది రాజకీయ ప్రాబల్యాన్ని శాశ్వతంగా కాపాడతామని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఎప్పుడూ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదు. ఒకప్పుడు సమాఖ్య స్ఫూర్తి కోసం, దక్షిణాది ప్రయోజనాల కోసం పోరాడిన టీడీపీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు, దక్షిణాదికి ఎలాంటి రక్షణలు కోరకుండా బీజేపీ అస్పష్ట వైఖరిని సమర్థించడం విడ్డూరంగా ఉంది," అని ఆమె అన్నారు. సమాఖ్య సమతౌల్యాన్ని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని, సహకార సమాఖ్య స్ఫూర్తిని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మెరుగైన పాలన అందించిన రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించే వ్యవస్థగా భారత ప్రజాస్వామ్యం మారకూడదని షర్మిల స్పష్టం చేశారు. ఈ మేరకు నారా లోకేష్ చేసిన ఓ ట్వీట్ ను ఆమె రీపోస్ట్ చేశారు.

నారా లోకేష్ ఏమన్నారంటే..!

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ఏపీ మంత్రి నారా లోకేష్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చిదంబరంను లక్ష్యంగా చేసుకుని పలు కీలక ప్రశ్నలు సంధించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం 1971 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ సీట్ల కేటాయింపు జరిగిందని, ఆ నిబంధన 2026 తర్వాత జరిగే తొలి జనాభా గణనతో ముగియనుందని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు చిదంబరంను ఉద్దేశించి లోకేష్ ట్వీట్ చేశారు. "డియర్ సర్... భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం, లోక్‌సభలో రాష్ట్రాల సీట్ల కేటాయింపు 1971 జనాభా లెక్కల ఆధారంగా నిలిపివేయబడిందన్న విషయం మీకు తెలియంది కాదు. 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణనతో ఈ నిలుపుదల ముగుస్తుంది. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తప్పనిసరిగా జరుగుతుంది. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలన్నీ, ఒక్కటి కూడా మినహాయింపు లేకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే పార్లమెంటులో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయి. ఈ అసమతుల్యత గురించే మేము మొదటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఎన్డీయే ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును, అన్ని రాష్ట్రాలకు దామాషా ప్రకారం సీట్లు పెంచే ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. మీలాంటి న్యాయ నిపుణులకు ఈ రాజ్యాంగపరమైన అంశాలు పూర్తిగా తెలుసు. మరి అలాంటప్పుడు, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లును ఎందుకు వ్యతిరేకించింది? దక్షిణాది దీర్ఘకాలిక ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయ లబ్ధి పొందడానికేనా? కాంగ్రెస్ పార్టీ మా సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ఆర్టికల్ 81 ప్రకారం 2026 తర్వాత ఏం జరుగుతుంది? ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది ప్రాతినిధ్యాన్ని కోల్పోవడం నిజం కాదా? అదే నిజమైనప్పుడు, ఆ నష్టాన్ని నివారించడానికి ఉద్దేశించిన రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను మీరెందుకు వ్యతిరేకించారు?" అని లోకేష్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా

హైదరాబాద్: బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన లొంగుబాటు అంటే, ఈయన అరెస్టు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఇద్దరు తోడు దొంగలని, వారు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి హైట్ ఒక్కటే తక్కువ అనుకున్నానని, కానీ బుర్ర కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారని, కానీ హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని కేటీఆర్ తెలిపారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఆ అమ్మాయి వివరాలు బయటపెట్టింది బీజేపీవారే అన్నారు. పేట్ బషీరాబాద్‌లో 15 మందిపై కేసులు నమోదయ్యాయని, వారంతా బీజేపీవారే అన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. రైతులు యూరియా ఉపయోగించడం తక్కువ చేయాలని, ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం వచ్చే సీజన్‌లో కూడా రైతులకు ఇబ్బంది తప్పదని అన్నారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరకడం లేదు కానీ గన్‌లు మాత్రం బాగా దొరుకుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

భూములను రైతులకు ఇచ్చేయాలి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఫార్మా సిటీ'ని మళ్లీ పునరుద్ధరిస్తామని హరీశ్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం తాము 16 వేల ఎకరాల భూసేకరణ చేశామన్నారు. దానికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అన్ని క్లియరెన్సులు కూడా వచ్చాయని వెల్లడించారు. ఏ ఉద్దేశంతోనైతే రైతుల దగ్గర నుంచి భూములు తీసుకున్నామో దానికి భిన్నంగా భూమిని వేరే అవసరాల కోసం వాడితే ఆ ల్యాండ్‌ను తిరిగి రైతులకే ఇచ్చేయాలని చట్టం చెబుతోందని తెలిపారు. ఫార్మా సిటీని రద్దు చేసి వేరే ప్రాజెక్ట్ పెడితే చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.

కోర్టులో ప్రభుత్వం అబద్ధాలు

ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని రేవంత్ సర్కార్ హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా అబద్ధాలు చెప్పిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓవైపు కోర్టుకు ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూనే మరోవైపు ఫ్యూచర్ సిటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. ఫార్మా సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని చట్ట ప్రకారం దాన్నే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## దేశం కష్టాల్లో ఉంది...సీఎంలతో సమావేశం జరపండి

మొదటి పేజి తరువాయి

రాజకీయ నాయకుడు కమల్ హాసన్ ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రులందరితో తక్షణమే ఒక జాతీయ సదస్సును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇంధనాన్ని పొదుపు చేయాలన్న ప్రధాని మోదీ పిలుపును తాను పూర్తిగా సమర్థిస్తున్నానని, ఇలాంటి క్లిష్ట సమయాల్లో జాతీయ బాధ్యత అనేది రాజకీయాలకు అతీతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నాలుగు నిమిషాల నిడివి గల వీడియో సందేశాన్ని పోస్ట్ చేసిన కమల్ హాసన్, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంక్షోభం, భారత ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్ యుద్ధం కారణంగా సముద్ర వాణిజ్య మార్గాలు స్తంభించాయి. దీనివల్ల మన వంటిళ్లపై, ఇళ్లపై భారం పడుతోంది. చమురు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి, కానీ దేశం శాశ్వతంగా ఉంటుంది" అని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. త్యాగం కేవలం పౌరుల నుంచి మాత్రమే ఆశించకూడదని, ప్రభుత్వాలు కూడా ఈ భారాన్ని పంచుకోవాలని హితవు పలికారు. ప్రజలపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించేందుకు కమల్ హాసన్ రెండు తక్షణ చర్యలను సూచించారు. మొదటిది.. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రాలు విధించే వ్యాట్ వంటి పన్నులను తగ్గించాలని, రెండవది.. మెట్రో, రైలు ఛార్జీలను కూడా తగ్గించడం ద్వారా ఎక్కువ మంది ప్రైవేట్ వాహనాలను వదిలి ప్రజా రవాణా వైపు మళ్లేలా ప్రోత్సహించాలని అన్నారు. గతంలో దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు భారతీయులంతా ఐక్యంగా నిలిచారని గుర్తుచేశారు. 1962 చైనా యుద్ధం సమయంలో సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికుల కోసం ప్రజలు తమ ఇళ్లలోని బంగారాన్ని విరాళంగా ఇచ్చారని, 1965 పాకిస్థాన్ యుద్ధం సమయంలో మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పిలుపు మేరకు వారానికి ఒక పూట భోజనం మానేశారని ఉదహరించారు. మన పెద్దలే అంతటి త్యాగాలు చేసినప్పుడు, మనం దేశం కోసం కనీసం ఇంధనాన్ని ఆదా చేయలేమా? అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ హయాంలో పునరుత్పాదక ఇంధన రంగం గణనీయంగా వృద్ధి చెందిందని ప్రశంసించారు. దిగుమతి చేసుకునే చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సౌర, పవన, అణుశక్తి చాలా ముఖ్యమని ఆయన నొక్కిచెప్పారు. ఈ సంక్షోభాన్ని అందరం కలిసి ఎదుర్కొంటే భారత్ మరింత బలంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి: రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో, చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా మూతపడిన ఎస్సీ హాస్టల్‌ను వెంటనే పునఃప్రారంభించాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి రాజేందర్ )కలెక్టర్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి, ఎమ్మార్వోలకు విద్యార్థులు, తల్లిదండ్రుల విన్నపం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సిరికొండ మండల కేంద్రం లో గత రెండు సంవత్సరాలుగా స్థానిక ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర/హాస్టల్ మూతపడి ఉండటం వల్ల నిరుపేద దళిత, వెనుకబడిన తరగతుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల తల్లి తండ్రుల కమిటి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు. నక్క రాజేందర్ మాట్లాడారు గతంలో ఎంతోమంది పేద విద్యార్థులకు వసతి, నాణ్యమైన విద్యను అందించిన ఈ ప్రభుత్వ వసతి గృహం, గత రెండేళ్లుగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా మూతపడటం తీవ్ర విచారకరం హాస్టల్ మూతపడటంతో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులు ప్రైవేట్ రూమ్‌లు అద్దెకు తీసుకోలేక, రోజువారీ రవాణా ఖర్చులు భరించలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. మరికొందరు విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి ప్రయాణాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాల్సిన హాస్టల్ భవనం ప్రస్తుతం పాడుబడిపోతోంది.జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి గారు రూరల్ శాసన సభ్యులు మరియు స్థానిక ఎమ్మార్వో తాసిల్దార్ గార్లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికల్లా ఈ హాస్టల్‌ను అన్ని వసతులతో పునఃప్రారంభించాలి.భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టి, వార్డెన్ మరియు సిబ్బందిని నియమించాలి.?ప్రభుత్వం, అధికారులు స్పందించి తక్షణమే ఈ హాస్టల్‌ను తెరిపించి పేద దళిత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థులతల్లిదండ్రులు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు మరియు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు దళిత సంఘాల నాయకులు.కోరుతున్నారు

## అధికారుల నిర్లక్ష్యానికి నిరుపేద బలి కరెంట్ షాక్‌తో యువకుడి పరిస్థితి విషమం



నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయప్రతినిధి రాజేందర్ ):లైన్‌మెన్ బాధ్యతారాహిత్యం వల్లే ప్రమాదం.. వైద్య ఖర్చులు, నష్టపరిహారం డిపార్ట్‌మెంటే భరించాలిసీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భీంగల్ ఏరియా కార్యదర్శి వి. బాలయ్య డిమాండ్.ధర్పల్లి విద్యుత్ శాఖ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా గోవిందపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన నగేష్ అనే యువకుడు కరెంట్ షాక్‌కు గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.నిన్న సాయంత్రం 6 గంటల సమయంలో గ్రామంలో కరెంట్ సమస్య రావడంతో, స్థానిక ఇన్‌చార్జ్ లైన్‌మెన్ తాను ఎల్ సీ (రాజ) తీసుకున్నానని చెప్పి నగేష్‌ను కరెంట్ స్తంభం ఎక్కించాడు. లైన్‌మెన్ మాట నమ్మి స్తంభం ఎక్కిన నగేష్, కరెంట్ సరఫరా అవుతుండటంతో భారీ షాక్‌కు గురై పైనుంచి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం హైదరాబాద్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భీంగల్ ఏరియా కార్యదర్శి వి. బాలయ్య మాట్లాడుతూ.. "లక్షల జీతాలు తీసుకునే లైన్‌మెన్లు క్షేత్రస్థాయిలో తాము చేయాల్సిన పనులను విస్మరించి, అనుభవం లేని ప్రైవేట్ వ్యక్తులకు రూ. 200 ఆశ చూపి పనులు చేయిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు" అని మండిపడ్డారు.మా డిమాండ్లు ప్రమాదానికి కారణమైన స్థానిక ఏఈ , లైన్‌మెన్‌లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. నగేష్‌కు హైదరాబాద్‌లో జరుగుతున్న వైద్య ఖర్చులన్నీ విద్యుత్ శాఖే భరించాలి. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం మరియు డిపార్ట్‌మెంట్ తరపున భారీ నష్టపరిహారం చెల్లించాలి.ఇలాంటి ఘోర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో నగేష్ కుటుంబానికి మద్దతుగా నిలవాలని బాలయ్య కోరారు.


## జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే భూపతి రెడ్డిలకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేదు..



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి రాజేందర్ )ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దీపక్ డిమాండ్ సిరికొండ, మే 22:సిరికొండ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ మూతపడి రెండేళ్లు గడుస్తున్నా, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని ఎమ్మార్పీఎస్ (వీ-రా) మండల అధ్యక్షులు దీపక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌ను పునఃప్రారంభించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్సీ హాస్టల్‌ను వెంటనే తెరిపించాలని గతంలోనే తాము జిల్లా కలెక్టర్ గారికి, అలాగే స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఆర్. భూపతి రెడ్డి గారికి స్వయంగా వినతి పత్రాలు సమర్పించినట్లు గుర్తు చేశారు. వినతి పత్రం అందించి ఇప్పటికి రెండు సంవత్సరాలు కావస్తున్నా, అటు అధికారుల నుంచి కానీ, ఇటు ప్రజాప్రతినిధుల నుంచి కానీ ఎలాంటి సానుకూల స్పందన రాలేదని మండిపడ్డారు. ?హాస్టల్ అందుబాటులో లేకపోవడం వల్ల దళిత, నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి, మూతపడిన సిరికొండ ఎస్సీ హాస్టల్‌ను యుద్ధప్రాతిపదికన పునఃప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ తరపున గట్టిగా కోరుతున్నట్లు దీపక్ స్పష్టం చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఉపాధి పనుల ఆకస్మిక తనిఖీ

---కూలీల సమస్యలపై అడిషనల్ కలెక్టర్ ఆరా. --కూలీలకు సౌకర్యాలు కల్పించాలి. :అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు.



ఏన్కూరు, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న పనులను అడిషనల్ కలెక్టర్ శ్రీజ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఏన్కూరు మండలం రెడ్ జోన్ ఉన్నందున ఉపాధి కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు త్రాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరు అయ్యేవిధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి చలపతిరావు , పంచాయతీ కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**

**అధికారుల- ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,నేటి శుభోదయ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో చేపట్టిన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభ దశలో జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృత స్థాయిలో చేపట్టినట్లు తెలిపారు.గ్రామపంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీల స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నాయని అన్నారు . అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పని చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. లికొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు .ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అయితే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని అన్నారు .దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమని, శాఖల సమన్వయంతోనే ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


=తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... మాణిక్యమ్మ గూడా సర్పంచ్, తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ.... వివోఏ లా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఐకెపి వివో ఎలా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా..సర్పంచ్, తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ... వివో ఎలా గౌరవ వేతనం ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలన్నారు కనీస వేతనం 20000 పెంచాలని డిమాండ్ చేశారు సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్పీ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలని కోరారు వివో ఏ లకు సీసీ పదోన్నత కల్పించాలన్నారు 20 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని తెలిపారు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు ఈ ఈ కార్యక్రమంలో... వివో ఏలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనడం జరిగింది

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల గోస

-- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి:కప్పాటి పాండురంగా రెడ్డి.



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,టిఆర్ఎస్ నాయకులు కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు.రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్నా,సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యంలో 50 శాతం కూడా కొనుగోలు చేయలేదని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల పేరుతో ఆరబెట్టిన ధాన్యానికీ 'తేమ ఎక్కువ'అని సాకులు చెబుతూ, క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,నీడ వంటి కనీస సౌకర్యాలు లేక రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేవని విమర్శించారు.ధాన్యం విక్రయించినా రైతుల ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియక అయోమయం నెలకొంది.ఈ పరిస్థితుల వల్ల తదుపరి సాగు కోసం రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.సన్న రకం వరి పండించిన రైతులకు క్వింటాకు రూ. 500 బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గన్నీ బ్యాగులు సరఫరా చేయడంతో పాటు,తేమ శాతం పేరుతో రైతులను వేధిస్తున్న మిల్లర్లు,అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, లేకపోతే రైతుల తరఫున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన


మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట : కలెక్టర్ మను చౌదరి



శామీర్‌పేట, మే 22 (నేటి శుభోదయ):అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా, పారదర్శకంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు.శుక్రవారం శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు.మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న స్థాయి కుటీర పరిశ్రమలతో ప్రారంభించి, ప్రస్తుతం హైదరాబాద్ శిల్పారామం వంటి వేదికలలో స్టాళ్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. ఆర్టీసీ బస్సుల నిర్వహణ నుంచి గానుగ నూనె, సబ్బుల తయారీ, చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయల సాగు వరకు అనేక రంగాల్లో మహిళలు రాణించడం అభినందనీయమన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి సవాళ్లను అధిగమిస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు.రైతుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ తొలి విడత పూర్తై, రెండో విడత అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని చెప్పారు.రాబోయే రోజుల్లో అల్పాహార పథకం కింద రాగిజావ, పాలు పంపిణీ, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం వంటి కొత్త పథకాల ద్వారా మరింత మంది అర్హులకు లబ్ధి చేకూర్చనున్నట్లు వెల్లడించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ కింద ఒక్కొక్కరికి రూ.75 వేల చొప్పున మొత్తం రూ.24.75 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు గృహనిర్మాణ సంస్థ, సివిల్ సప్లై, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన, మెడికల్, ఆర్టీసీ, స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డీఆర్వో చంద్రావతి, ఆర్డీవోలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్, ఆలియాబాద్, ముదుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఐ కమిటీ సభ్యుడు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సినీ డైరెక్టర్ మారుతి, నటుడు సప్తగిరి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,(నేటి శుభోదయ) ప్రముఖ సినీ డైరెక్టర్ మారుతి మరియు నటుడు సప్తగిరి శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం సినీ ప్రముఖులు ఆలయ విశిష్టతను కొనియాడుతూ భక్తులతో పలకరించినట్లు సమాచారం. దేవస్థానం అధికారులు, భక్తులు, సినీ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచటం బాధ్యత గా తీసుకోవాలి

: జిల్లా టూరిజం ఇంచార్జీ అధికారి సునీల్ రెడ్డి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అది సామాజిక బాధ్యత అని జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జీ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం బౌద్ధక్షేత్రం వద్ద స్వచ్ఛత కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యం కు మించిన ఆస్థి మరొకటి లేదన్నారు. ఆ ఆరోగ్యం ను కాపాడుకునేందుకు పర్యావరణం ను సంరక్షించాలన్నారు. పర్యాటక ప్రాంతం ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మొక్కలు "నాటే కార్యక్రమం ను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్ శివ, వివిధ పంచాయతీల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, రాంబాబు, ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సోసైటీ ఛైర్మన్ గా తీగ రమణయ్య బాధ్యతలు స్వీకరణ నేలకొండపల్లి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: స్థానిక ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడుగా తీగ రమణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 8 న డైరెక్టర్ మైశా శంకర్ ను పాలకవర్గం అంతా కలిసి అధ్యక్షుడు గా ఎన్నుకున్నారు. కాగా సోసైటీ లో తాను సీనియర్ సభ్యుడు గా ఉన్నానని రాయగూడెం కు చెందిన సోసైటీ మరో డైరెక్టర్ తీగ రమణయ్య హైకోర్టు ను ఆశ్రయించారు. సోసైటీ బైలా ప్రకారం తనకు అవకాశం కల్పించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారి అధ్యక్షుడు గా తీగ రమణయ్య ను నియమిస్తూ ఉత్తర్వలు జారీ చేశారు. శుక్రవారం సోసైటీ కార్యాలయం లో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సొసైటీ బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు పేర్కోన్నారు. సోసైటీ అధ్యక్షుడు గా "బాధ్యతలు స్వీకరించిన రమణయ్య ను వివిధ పార్టీల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి ఖమ్మం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## భద్రాచలంలో 12.928 కేజీల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,నేటి శుభోదయ)భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ సిబ్బందితో కలిసి కొల్లుగూడెం వెళ్లే ర్యాంప్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.కూనవరం రోడ్ వైపు నుండి భద్రాచలం వస్తున్న మోటార్ సైకిల్‌ను తనిఖీ చేయగా భద్రాచలంకు చెందిన మురళీకృష్ణ, దుమ్ముగూడెం మండలానికి చెందిన గుండి వంశీకృష్ణ, తెల్లం ముఖేష్ ఒడిశాలోని విక్రం, శంకర్ వద్ద నుండి కొనుగోలు చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి రెండు ప్యాకెట్లలో 12.928 కేజీల గంజాయి, సుమారు రూ.6,46,400 విలువైన సరుకు, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం, సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.భద్రాచలం పోలీసులు, దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు దిగిన వివోఏలు




దమ్మపేట, నేటి శుభోదయ ::: తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివోఏ లా పిలుపుమేరకు దమ్మపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట దమ్మపేట మండలంలో వివోఏ పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ తీర్చాలని కోరుతూ నిరవదిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వివోఏల మండల సంఘ నాయకురాలు కడిమి ధనలక్ష్మి మాట్లాడుతూ చాలిచాలని జీతాలతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ప్రభుత్వం తక్షణమే స్పందించి వివోఏ ల కనీస వేతనం రూ 26000 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలానే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ వర్తింపజేయాలని అర్హులైన వివోఏలకు పదోన్నతి కల్పించాలని కోరారు. వివోఏ లు పనిచేస్తున్న వారందరికి సాధారణ , ఆరోగ్య భీమా రూ 20 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెచ్చిన 58జి.ఓ ను సవరించి పనిభారం తగ్గించాలన్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు తమ డిమాండ్లు నెరవేర్చాలని అర్జీలు పెట్టుకున్న వినతిపత్రాలు అందించిన అధికారుల నుండి కనీస స్పందన కరువైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చివరి ప్రయత్నంగా సమ్మెబాట పట్టినట్టు తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లను తీర్చేవరకు సమ్మె విరమించేది లేదని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో టి భద్రమ్మ, యం. వెంకటమ్మ, యన్. శ్రీలత, బి.భవానీ, కే.కమల ,మంగ,సీత,చెన్నమ్మ ,శ్రీలత, శ్రీదేవీ తదితరులు పాల్గొన్నారు.

## మూలగొడ్ల సత్యనారాయణ కి నివాళులు



: శెట్టి ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన మున్నూరు కాపు పెద్దలు కీర్తి శేషులు మూలగొండ్ల సత్యనారాయణ దశదినకర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, సీనియర్ నాయకులు మూలగొండ్ల శ్రీహరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల, కె కె సి ఛైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్, మూలగొండ్ల వేణు, నర్సింగ్ నాగేశ్వరరావు, జి శ్రీదేవి,పింగళి నరేష్, పగడాల చందు, కందుల పణి, కందుల మోహన్ కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం వారి కుమారులు న్యాయవాది శ్రీధర్,నవీన్ కుమార్ లను కలిసి వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి

- 83వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, నేటి శుభోదయ ::: పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకులు రాంరెడ్డి వెంకటరెడ్డి అని, వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం రాంరెడ్డి 83వ జయంతి సందర్భంగా లింగాల క్రాస్ రోడ్ లోని రాంరెడ్డి వెంకట రెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో కీర్తిశేషులు అయినప్పటికీ వారి పేరు మాత్రం కొంతకాలం మాత్రమే తలుచుకుంటున్నామని, కానీ రాంరెడ్డి అంటే ఒక బ్రాండ్ లాగా ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహనీయుడు మన రాంరెడ్డి వెంకటరెడ్డి అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలంటే పదిమందికి ఉపయోగపడే మంచి పని చేయాల్సి ఉంటుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పదవిని అనుభవించి కూడా సామాన్యమైన జీవితం గడిపిన వ్యక్తి, నిస్వార్ధ రాజకీయంతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారిని ఆదర్శంగా తీసుకుని యువత బాధ్యతతో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామనాథం, రాయల లక్ష్మయ్య, గ్రామ సర్పంచులు జి రెడ్యా జి భాషా, ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్. కోటేశ్వరరావు, సుమన్ కోటి, అంబడిపూడి సత్యం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు, ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్ర రావు, దుద్దుకూరు నాగేశ్వరరావు పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య సింగం వెంకన్న మాజీ ఎంపీపీ రాందాస్, బానోతులాల, పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు, రాంరెడ్డి వెంకట రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రదళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ.

జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,నేటి శుభోదయ) దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ దళితుల హక్కుల సాధన, అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వంటి సామాజిక దురాచారాలను రూపుమాపేందుకు ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.దళిత ఉద్యమ పితామహుడిగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ అన్నారు. దళితులలో చైతన్యం తీసుకురావడానికి ఆయన అహర్నిశలు శ్రమించారని తెలిపారు. మహనీయుల చరిత్ర, ఆశయాలు, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు . దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు చూపిన మార్గాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజాపాలన

అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ద్వంద్వ లక్ష్యాలు : తోటకూర వజ్రేష్ యాదవ్




శామీర్‌పేట్, మే 22 (నేటి శుభోదయం):ప్రజల సమస్యలను గ్రామ స్థాయి నుంచే గుర్తించి దశలవారీగా పరిష్కరించడమే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.శుక్రవారం శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామీణ-పట్టణాభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 99 రోజులపాటు పది ప్రధాన అంశాలపై గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆ నివేదికల ఆధారంగా పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు.ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, సంబంధిత నియోజకవర్గానికి స్కూల్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నరకం వరికి బోనస్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు.ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం, పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్, వార్డు స్థాయి అభివృద్ధి పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తే జిల్లా అభివృద్ధిలో ముందంజలో నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, ఫైజాన్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు శిరీష్, శ్రీదేవి, రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్. భూపతిరెడ్డి చొరవతో తండా రోడ్డు పనుల పునఃప్రారంభం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి ):నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలో నిలిచిపోయిన రహదారి పనులను పునఃప్రారంభించేందుకు స్థానిక శాసనసభ్యులు శ్రీ ఆర్. భూపతిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గతంలో నిధులు మంజూరై, పనులు ప్రారంభమైనప్పటికీ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయిన రోడ్డు పనులపై ఎమ్మెల్యే గారు దృష్టి సారించారు.1.70 కోట్లతో బీటీ రోడ్డు పనులు:గంగారాయి విలేజ్ నుండి రాంచందర్ పల్లె తండా వరకు 2.7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుండి ఒక్క కోటి 70 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.పనులు మధ్యలో నిలిచిపోవడంతో ప్రయాణికులు, గిరిజనులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి గారు, వెంటనే రోడ్డు కాంట్రాక్టర్ శ్రీ ఈశ్వర్ గారితో మాట్లాడారు. పనుల్లో ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.ఘనంగా పనుల ప్రారంభం:ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ ఈశ్వర్ గారు జంగిలోడి తండా సర్పంచ్ మరియు తండా పెద్ద మనుషులతో కలిసి ఈరోజు రోడ్డు పనులను అధికారికంగా పునఃప్రారంభించారు.చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించి, పనులు ముమ్మరంగా సాగేలా చూసిన రూరల్ ఎమ్మెల్యే శ్రీ ఆర్. భూపతిరెడ్డి గారికి రాంచందర్ పల్లె తండా, జంగిలోడి తండా మరియు గంగారాయి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలి పాముల శ్రీను గుండె పోటుతో మృతి



కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న సమయంలో పాముల శీను గుండెపోటు రావటంతో అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీను మరణ వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ శ్రీను మృతి దేహాన్ని సందర్శించి ఉపాధి హామీ పనుల్లో చనిపోయిన పాముల శీను మరణం విషయాన్ని జిల్లా కలెక్టర్ కి, ఉన్నతాధికారులకు తెలియజేశారు. పాముల శీను కుటుంబాన్ని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.

## ఉపాది హామీ కూలీ మృతి ఎక్సగ్రేషియా 10 లక్షలు చెల్లించాలి

: సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్

కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొణిజర్ల మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకంలో పనిచేస్తున్న పాముల శ్రీనివాసరావు మాస్టర్ రోల్ నమోదు చేయించుకుని (ఫోటో దిగి) పని చేస్తుండగానే అతనికి వడదెబ్బ తగిలి పని చేస్తున్న ప్రాంతంలో పడిపోయి మృతి చెందడం జరిగింది. ఆయన కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రూ 10 లక్షలుఎక్స్ గ్రెషియో చెల్లించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాముల శ్రీనివాసరావు మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఎందుకంటే పనిచేస్తున్న ప్రాంతంలో వేసవి దృష్టా నివారణకు సామాగ్రిని నిల్వ ఉంచలేదు. పనిచేస్తున్న కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లుగా లేదు. ప్రభుత్వాలు ఇప్పటికైనా వేసవి నివారణ చర్యలు తీసుకొని పనిచేస్తున్న కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి పరిహారం రెండు లక్షలు ఏ విధంగా కుటుంబ యజమాని చనిపోతే పోషణకు ఏవిధంగా సరిపోతాయో ప్రభుత్వమే చెప్పాలి. పథకం నిబంధనలో నష్టపరిహారం 10 లక్షలు రూపాయలు వచ్చే విధంగా ఇన్సూరెన్స్ ప్రీమియమును ప్రభుత్వమే చెల్లించి ఆ కుటుంబం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీనివాసరావు భౌతిక కాయన్నీ పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్ రావు, కొణిజర్ల సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి స్వర్ణ రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

## మృతురాలి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన బూర్గు బాయమ్మ దహన సంస్కారాల కోసం ఆ గ్రామానికి చెందిన మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. శుక్రవారం మృతురాలి బంధువులకు మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య చేతుల మీదగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లికొండ వీరభద్రరావు, మాజీ ఉప సర్పంచ్ వీరపనేని చెన్నకేశవరావు, వార్డు మెంబర్ బూర్గు నందిని, మేడా సంపత్, వీరపనేని తిరుపతయ్య, ఈలప్రోలు వేణు, ఏసు కృపా, బూర్గు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు పింఛన్కు దరఖాస్తు చేసుకోవాలి షేక్ హాజీ బాబా

మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోప్రజా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే దిశగా చర్యలలో భాగంగా తమ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నూతన పెన్షన్ దారుల దరఖాస్తులను తేదీ 22-05-2026 నుండి 25-05-2026 వరకు స్వీకరించడం జరుగుతుంది. అర్హులైన పెన్షన్ దారులందరు కింది పత్రాలతో హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవలసిందిగా మనవి.పాస్ ఫోటో,ఆధార్ జిరాక్స్,రేషన్ కార్డ్ జిరాక్స్,బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్,ఓటర్ కార్డ్ జిరాక్స్ వికలాంగులు/వితంతువులు/ఒంటరి మహిళలు/వృద్ధుల - సర్టిఫికెట్స్ లు జిరాక్సు తమ తమ గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా ఈ ప్రకటనలో తెలిపారు

## రేపు అభినందన సభ : నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్, మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ల అభినందన సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 ఆదివారం ఉదయం 11.00 గంటలకు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్, మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ల అభినందన సభ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి ఎస్ ఆర్ గార్డెన్స్ లో అభినందన సభ కార్యక్రమం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లు పాల్గొంటారని వీరితో పాటు శాసనసభ సభ్యులు,కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొనెదరు అని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత , మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పార్టీ శ్రేణులను కోరారు.

## చల్లని త్రాగునీరు చలివేంద్రం ప్రారంభించిన మాజీ కార్పొరేటర్లు బుడిగం శ్రీను, జక్కుల లక్ష్మయ్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బురహాన్పురం బస్ డిపో రోడ్ నందు గల అయ్యప్ప టెంట్ హౌస్ అండ్ క్యాటరింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని త్రాగు నీరు "చలివేంద్రం" ను 45 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివారావు, జక్కుల లక్ష్మయ్య లు ముఖ్య అతిథి గా హాజరై రిబ్బన్ కత్తిరించి చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మంచినీరు ఎక్కువగా త్రాగాలని వారు కోరారు. డిపోరోడ్డు లో ప్రజలకు, బాటసారులకు చల్లని నీరు ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ కారక్రమం లో అయ్యప్ప టెంట్ హౌస్ అధినేత జక్కుల వెంకటరమణ, మారుతీ ప్లస్ ఛానల్ యండి వెంకట్, డాక్టర్ గోపాల్,కోపూరి గిరి, శేషు, పులి చిన్ని, కందుకూరి మహేష్, మిల్లు శ్రీనివాస్, నల్లగట్టు మహేష్ బాబు, వీరబాబు,కనకపూడి కృష్ణ, తంగేళ్ల కార్తిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర దొంగల పై పోలీసుల నిఘా..!!



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళీ అర్షం) నేటి శుభోదయ:(మే 22);వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత కొద్ది రోజులుగా ఇతర రాష్ట్రాలు నుండి ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన నేరగాళ్ళు ఇండ్ల చోరీలతో పాటు, చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ కావడం, ముఖ్యంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర బిందువుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు మారడంతో నేరగాళ్ళు రైలు మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకోని పలు చోరీలకు పాల్పడటం, అనంతరం నిందితులు ఇదే రైలు మార్గం ద్వారా తిరిగి వారి స్వస్థలాలకు చేరకుంటున్నారు. ఇలాంటి నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అంతర్ రాష్ట్ర దొంగలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపోందించారు. ఇందులో భాగంగా అంతర్‌రాష్ట్ర దొంగలను ముందుగా గుర్తిండం అలాగే చోరీల కట్టడికై రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి, సిసిఎస్ ఏసిపి సదయ్య అధ్వర్యంలో నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు బృందాలు చోప్పున వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రభుత్వ రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో విధులు నిర్వహిస్తారు. దేశంలోని వివిధ మార్గాల ద్వారా ముఖ్యంగా ఉత్తర భారత దేశం నుండి వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ఆగే రైళ్ళలో ఇక్కడకి చేరుకున్న ప్రయాణికుల్లో ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత ప్రయాణికులను గుర్తించి వారిని, వారి సామగ్రిని సైతం కుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వారి నుండి పూర్తి వివరాలను సేకరించిన అనంతరం ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత వ్యక్తుల సంబంధిత వ్రేలి ముద్రలు, ముఖాలను ఫేస్ రికగ్నైజేషన్‌తో పాటు పోలీసుల వద్ద వున్న

## కమిషన్ల కోసమేనా పనులు..

**– 90 రోజులుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రోడ్డు తవ్వకాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 46 వ డివిజన్‌లోని 2వ బ్లాక్‌లో రోడ్డు విస్తరణ పేరుతో చేపట్టిన తవ్వకాలు దాదాపు 90 రోజులు గడిచినా ఇంకా పూర్తికాకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. రోడ్డును తవ్వి వదిలేయడంతో ప్రజలు ప్రతిరోజూ దుమ్ము, ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాల భయంతో ఇబ్బందులు పడుతున్నారు.స్థానిక ప్రజల ఆరోగ్యం, ప్రయాణ సౌకర్యాల గురించి పట్టించుకోకుండా పనులు అర్ధాంతరంగా నిలిపివేయడంపై ప్రజలు మండిపడుతున్నారు., కమిషన్ల కోసం కక్కుర్తిపడి కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై ప్రజలను ఇంతలా ఇబ్బందులకు గురిచేస్తున్నారా?" అంటూ బిఆర్ ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరైన విధానం కాదని, పనులు ప్రారంభించిన తర్వాత వాటిని వేగంగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రశ్నిస్తున్నారు. "శిలాఫలకాల మీద ఉన్న దృష్టి, అభివృద్ధిపై ఉంటే బాగుండేది అని హితవు పలికారు. ప్రచారాల కోసం శిలాఫలకాలు ఏర్పాటు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, ప్రజల సమస్యల పరిష్కారంపై ఉంటే 46వ డివిజన్ పరిస్థితి ఇలా ఉండేది కాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు మరియు 46 వ డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**– ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు.ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**ఆటోను తాడుతో లాగుతూ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నిరసన**



వికారాబాద్ మే 22 నేటి శుభోదయ :పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆటోకు తాడు కట్టి లాగుతూ ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంధన ధరల భారం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజలపై అదనపు భారంగా మారిందన్నారు. ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను తగ్గించాలని, ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, శుభప్రద్, రామ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు మంచినీటిని విడుదల చేయాలి

**: సిపిఐ నేత మొహమ్మద్ సలాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎండ తీవ్రతతో భూగర్భ జలాల ఎండిపోయాయి. బోర్లలలో నీళ్లు ఇంకిపోయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బావులు పూర్తిగా ప్రభుత్వం మూసి వేయటం జరిగింది. రెండు రోజులకోసారి 20 నిముషాలు పాటు నీటిని వదులుతున్నారు. అది దేనికి సరిపోవటం లేదు కనీసం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు రోజు వారీగా గంటసేపు మంచినీటిని విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహ్మమద్ సలాం డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎత్తు ప్రాంతాల ప్రజలకు నీళ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని సలాం కోరారు . ఎండ తీవ్రంగా వుంది బయటికి రాకుండ వుండండి అని చెప్పి చేతులు దులుపు కుంటున్నాను. కార్మికులు, ప్రజలు రద్దీ గా వున్నా ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్టాండ్, రైల్వేస్టేషన్లల్లో మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ ఉద్యోగస్థులకు సమయాన్ని మినహించాలని (విశ్రాంతి కొరకు ) రోడ్ల పై నీటిని చల్లించాలని సలాం డిమాండ్ చేశారు. స్థానిక నర్సింహా స్వామిగుట్ట వద్ద ఎండీ రెహమాన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, షేక్ సైదా, జ్వాలా నర్సింహారావ్, వి రమణ, షేక్ చానా, డాక్టర్ ఖాసీం పాషా,ఎండీ మజీద్, డి. శేఖర్, భద్రం, కరీం తదితరులు పాల్గున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రతినిధులు

**కాకునూర్ గ్రామ లబ్ధిదారునికి ఆర్థిక సహాయం**



కేశంపేట, నేటి శుభోదయ:ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్‌నగర్ నియోజకవర్గంలోని కాకునూర్ గ్రామానికి చెందిన కడుపు లింగయ్య కుమారుడు కడుపు శివశంకర్‌కు సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) పథకం ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకునూర్ గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు, మాజీ సర్పంచ్ గంద్ర లక్ష్మమ్మ, పొమలపల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమాదేవి కోటీశ్వర్, వార్డు సభ్యుడు సీమల శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు అరె కృష్ణ, డిల్లీ శేఖర్, మోటే శ్రీశైలం, మోటే పర్వతాలు, కరికే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణంలో ఐజమీా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి : ఈ సందర్భంగా రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నిన్ననే జిల్లా కలెక్టర్‌తో సమావేశమై వెంటనే జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులు పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి దారుణమన్నారు. సదాశివపేట పరిధిలో మొత్తం 4 వేల 693 ఎకరాల్లో జొన్న పంట సాగు జరిగిందని తెలిపారు. ఒక ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని, కానీ ప్రభుత్వం మాత్రం పరిమిత క్వింటాళ్లనే కొనుగోలు చేస్తోందని విమర్శించారు. కనీసం ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం విధించిన పరిమితుల కారణంగా రైతులు బయట మార్కెట్‌లో తక్కువ ధరలకు జొన్నలను అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. "పండించేది రైతు... లాభపడేది దళారులా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు పడితే రైతుల ధాన్యం, జొన్నలు తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే తార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, షెడ్లు వంటి సౌకర్యాలు సరిపడా అందుబాటులో ఉంచాలని అధికారులను డిమాండ్ చేశారు. రైతు చెమట చుక్క వృథా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు."వాన వచ్చినప్పుడు గొడుగు పట్టినట్టు ఎన్నికల సమయంలో మాత్రమే రైతు గుర్తొస్తున్నాడు" అంటూ ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ రైతుల తరఫున పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కిసాన్ సంగ్ అధ్యక్షులు నరసింహారెడ్డి, అంజన్న, అక్బర్ హుస్సేన్, చీల మల్లన్న, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ క్లీనింగ్ కార్యక్రమం






వికారాబాద్ 22మే నేటి శుభోదయ :వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాంపస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో విస్తృతంగా శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల పరిసరాలను స్వచ్ఛంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు మరియు సిబ్బంది సమిష్టిగా పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి. గీతాలక్ష్మీ పట్నాయక్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాధికా, చిన్న సోమన్న, డాక్టర్ కలీముల్లా, మల్లయ్యతో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.

# ఐడీఓసీ పెద్దపల్లిలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మే - 22, నేటి శుభోదయ:ఐడీఓసీ పెద్దపల్లిలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ..... దళితోద్ధరణకు, మూఢనమ్మకాల నిర్మూలనకు, సమాజంలో సమానత్వం కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అనితరసాధ్యమైనదని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, ఆ దిశగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొనాలి.

### -మండల అధ్యక్షుడు నరేందర్ కార్యకర్తలకు పిలుపు.



ఏన్కూరు, నేటి శుభోదయ:: ఖమ్మం సుడా చైర్మన్ గా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రమాణ స్వీ కారం చేయనున్న సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్ కోరారు. శుక్రవారం ఏన్కూరు లో ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంజీవరెడ్డి భవన్ నుండి ఎస్ ఆర్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు . ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి,ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, జిల్లా కమిటీ కార్యదర్శి తంబళ్ల సామేలు, రైతు సంఘం నాయకుడు మేడా ధర్మారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, నాయకులు పూర్ణ కంటి మైసారావు, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, దళపతి భువనేశ్వర్ రాజు, చిన్న స్వామి,పంతగాని నరేష్,మాలోత్ నరసింహారావు, కోటాచారి, నాగేశ్వరరావు ,భూక్య హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### : డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్ రామ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము బాలాపూర్ మండలం జెల్ పల్లి లో.. డిప్యూటీ కమిషనర్ బి వెంకట్ రామ్ జనగణన కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్ల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ కమిషనర్ మరియు ఛార్జ్ అధికారి బి.వెంకట్ రామ్ తెలిపారు.జనగణనలో భాగంగా ప్రతి ఎన్యూమరేటర్ తప్పనిసరిగా ప్రతి గృహాన్ని సందర్శించి వివరాలను పారదర్శకంగా సేకరించాలని,ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు.జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ,ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ధారించాలని ఆదేశించారు.ప్రజలందరూ జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని,వారు అందించే సమాచారం దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రతి ఎన్యూమరేటర్ రోజుకు కనీసం 40 గృహాల వివరాలు నమోదు చేయాలని,ప్రభుత్వం నిర్దేశించిన గడువు జూన్ 9 లోపు జనగణన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బి.వినయ్ కుమార్,ఫీల్డ్ ట్రైనర్ విజయ్ భాస్కర్ రెడ్డి,సిబ్బంది మధుసూదన్ రెడ్డి,శాంతి కుమార్,అభిరామ్,లోకేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పేరుతో భారీ గుంతలు కాలనీ కీ భవిష్యత్ లో ప్రమాదకరం

### బిజెపి నిరసన కార్యక్రమం..



మియాపూర్ నేటి శుభోదయ .. :మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియో కాలనీలో ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, స్థానికుల అభిప్రాయాలను పూర్తిగా పక్కనపెట్టి నాలా పనుల పేరుతో భారీ గుంతలు తవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. కమిషన్ల కోసం చేపడుతున్న ఈ పనుల వల్ల కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వం రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకులు సమ్మెట ప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రజలకు ఇబ్బందులు భవిష్యత్ లో ప్రమాదాలు మాత్రమే ఎదురవుతాయని నాయకులు అధికారులను నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా, సరైన భద్రతా చర్యలు పాటించకుండా పనులు చేపట్టడం పూర్తిగా నిర్లక్ష్యపూరిత చర్య అని మండిపడ్డారు.ఈ సమస్యను త్వరలోనే భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన తర్వాతే పనులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులతో జరిగిన చర్చల అనంతరం నాలా పనులను తాత్కాలికంగానిలిపివేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం




గజ్వేల్, 22 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వాసవి క్లబ్ మరియు యూత్ క్లబ్ మరియు వనిత క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వాసవి క్లబ్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షునిగా గంగిశెట్టి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గంగారమేష్, కోశాధికారిగా తొడుపునూరి కాశీనాథ్, యూత్ క్లబ్ అధ్యక్షునిగా బుస్సా నితీష్, ప్రధాన కార్యదర్శిగా కైలాస ప్రశాంత్, కోశాధికారిగా ఎర్రం విక్రాంత్, మరియు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా గంగిశెట్టి నాగమణి, ప్రధాన కార్యదర్శిగా జగ్గయ్యగారి లత, కోశాధికారి సిద్ది నాగశ్రీ ని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా చామర్తి శ్రీనివాస్ మాంకాల నవీన్ కుమార్, హరికిరన్, చింత రాజేంద్రప్రసాద్, కె వెంకటేశ్వరరావు, జగ్గయ్యగారి శేఖర్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, ఉప్పల మెట్టయ్య, ఉప్పల కృష్ణమూర్తి, అత్తెల్లి శ్రీనివాస్, మల్యాల భద్రయ్య, సిరిపురం చంద్రకళ, కొమురవెల్లి సరిత, తోడుపునూరి శారద, గంగిశెట్టి బాలయ్య, ఆంజనేయులు, ఉమేష్, భాస్కర్, సంతోష్ కుమార్ గందె యాదగిరి, గంగిశెట్టి శారద, మంజుల, సిరిపురం సత్యనారాయణ, కొత్త గోవర్ధన్, గంగ రమేష్, గందే సంతోష్, ఆర్యవైశ్య నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వాగు వద్ద చెట్టుకు మంటలు.. రోడ్డుపై కూలి ట్రాఫిక్‌కు అంతరాయం

### సమయస్ఫూర్తితో స్పందించిన కేశంపేట పోలీసులు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట నుండి కొత్తపేటకు వెళ్లే ప్రధాన రహదారిలో వాగు సమీపంలో ఉన్న భారీ చెట్టుకు అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. చెట్టు మొదలు పూర్తిగా కాలిపోవడంతో కొంతసేపటికే చెట్టు విరిగి రోడ్డుపై పడిపోయింది. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం సమయంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేశంపేట సీఐ నరహరి వెంటనే పోలీసు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం మరింత పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలను నిలిపివేశారు. అనంతరం జేసీబీ సహాయంతో రోడ్డుపై పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.పోలీసులు వేగంగా స్పందించి సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన కేశంపేట పోలీసులను స్థానికులు అభినందించారు.

# చిన్నారి స్కందకి మెరుగైన వైద్యం అందించే బాధ్యత నాది

### మంత్రి దామోదర రాజనర్సింహ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: నెఫ్రోటిక్ సిండ్రోమ్ తో బాధపడుతున్న ఏడేళ్ల చిన్నారి నవంబర్ నెలలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తిరిగి మరోసారి కండ్లు వాపు చిన్నారి కుటుంబ సభ్యులతో నేరుగా చరవాణిలో మాట్లాడిన మంత్రి ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించేలా ఆదేశిస్తానన్న మంత్రి చిన్నారి స్కంద కు చిట్టి తల్లి నీకు నేనున్న అంటూ భరోసా చిన్నారి స్కందకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆదేశాలు ఎప్పటికప్పుడు పాప అప్డేట్ ఇవ్వాలని ఆదేశాలు వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

# ప్రజా పరిపాలనలో-సంక్షేమ పథకాలు.. -ఎమ్మెల్యే రేవూరి-

హనుమకొండ జిల్లా (నేటి శుభోదయ) మే 22; ప్రజా పరిపాలనలో సంక్షేమ పథకాలు ప్రజల ముంగిట్లోకి వస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నాడు, వరంగల్ హంటర్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజ్ సారయ్య,వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ...99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంజిల్లాలోవిజయవంతంగాఅమలవుతోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు చేరుతున్నాయని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి, విద్యా రంగ బలోపేతం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించే వినూత్న పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురానుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల హాజరు శాతం పెంపు కోసం ఈ విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, రైతు భరోసా వంటి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయని అన్నారు.మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. తెలంగాణ నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎం సువిధా -- నాబార్డ్" శిక్షణ పూర్తి చేసిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు.

# మహేశ్వరంలో అభివృద్ధి పై సబితా ఇంద్రారెడ్డి చర్చకు సిద్ధమా కాకి ఈశ్వర్ ముదిరాజ్ డిమాండ్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సబితా ఇంద్ర రెడ్డి సిరిగిరి పురం గ్రామం లో రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం తప్పు అని ఆయన అన్నారు గత రెండు సంవత్సరాల నుండి మహేశ్వరం గ్రామంలో 2 కోట్ల 50 లక్షలు రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో ఎస్ డి ఎఫ్, హెచ్ ఎం డి ఏ, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి పనులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్లు, పాఠశాల ప్రహరీ గోడ, తదితర పనులు చేశామన్నారు. ఈ యొక్క పనులు సబిత ఇంద్రారెడ్డికి కనబడుటలేదని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇవన్నీ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని ప్రజలు రైతులు యువకులు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉండటం వీరికి ఇష్టం లేక మొసలి కన్నీరు కారుస్తున్నారని వీరి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కాకి ఈశ్వర్ ముదిరాజ్ జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం మా అని సవాలు విరిసిరారు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో ఆమె కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి మూడుసార్లు మంత్రి పదవి అనుభవించి ఈరోజు బిఆర్ఎస్ పార్టీ లో చేరి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ తరపున మరొక్కసారి కాంగ్రెస్ పాలను విమర్శించకూడదని హెచ్చరిస్తున్నాము.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### : జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,నేటి శుభోదయ) జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో వ్యక్తుల జీవితాలు దుర్భరమవుతాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు.



సంబంధిత శాఖలన్నీ ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గత సమావేశం నుండి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఆర్టీసీ ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పై గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏఈ కి వినతి పత్రం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంక్షేమ సంఘం నాయకులు హైదర్ నగర్ ఏ ఈ మాధురి కీ వినతి పత్రం సమర్పించారు. నడిగడ్డ తండాలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు చాలా వరకు శిథిలావస్థకు చేరి వంగిపోయి ఉన్నాయి. వర్షాకాలంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటి స్థానంలో వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలనీ ,అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు నివాస గృహాల లోపల ఉన్నాయి. దీనివల్ల ఇంటి నిర్మాణాలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. ఆ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన, లైన్‌లోకి మార్చాలని,తండాలో కొన్ని ఇండ్లకు ఇప్పటికీ విద్యుత్ మీటర్లు లేవు. అర్హులైన వారికి వెంటనే కొత్త మీటర్లు మంజూరు చేసి ఇంటికి ఇంటికి విద్యుత్ సరఫరా కల్పించాలని స్వయంగా పరిశీలించి, తండాలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, గౌరవ అధ్యక్షులు యం రెడ్యానాయక్,కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, ఉపాధ్యక్షులు నాయిని రత్నకుమార్,సభ్యులు కాట్రావత్ శంకర్ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం

### సిటిజన్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

### ఖమ్మం బ్రాంచ్ వారి సర్వసభ్య సమావేశంలో వక్తలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం అని సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ కస్టమర్ల సమావేశంలో బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం ఖమ్మం కావేరి హోటల్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు , మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ హాజరయ్యారు.సమావేశం ప్రారంభానికి ముందు సొసైటీ వ్యవస్థాపకులు స్వర్గీయ వాసిరెడ్డి హనుమంతరావు చిత్రపటానికి పూలదండలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన వ్యాపార ప్రగతి, విజయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం. నరేంద్ర కుమార్ సొసైటీ ద్వారా త్వరలో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలు, సేవల గురించి సభ్యులకు అవగాహన కల్పించారు.సభ్యులు అడిగిన సందేహాలకు చైర్మన్ ఎండీ వెంటనే సమాధానాలు ఇచ్చి పూర్తి వివరణ అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పురపాలక పెద్దలు, రిలేషన్‌షిప్ మేనేజర్ జి. సాయిబాబు, బ్రాంచ్ మేనేజర్ కె. సైదేశ్వరరావు, సిబ్బంది కె. రాజేష్, టి. వరప్రసాద్, రామ్ గోపాల్, ఎం. మహేష్, ఎం. లక్ష్మణరావు, పి. దయామణి, జి. మేరీ శ్రీ పాల్గొన్నారు.



## 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 22,నేటి శుభోదయ), జిల్లా కార్యాలయం ముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ వారు నిర్వహిస్తున్న 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంపై జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చి 24 నుండి జూలై 5 వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లాలో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు 92 హై రిస్క్ గ్రామాలను ఎంపిక చేయగా, ఇప్పటివరకు అందులో 45 గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక క్యాంపులకు 7,074 మంది హాజరయ్యారు. మొత్తం 4,698 మందికి స్క్రీనింగ్‌తో పాటు ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. అందులో 89 మందిని టిబి వ్యాధిగ్రస్తులుగా గుర్తించి వారికి చికిత్స ప్రారంభించడం జరిగినదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఢిల్లీకి చెందిన అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా విస్తృతంగా సర్వేలు నిర్వహించి టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. అలాగే క్షయవ్యాధిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని, ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను పెంచాలని అధికారులకు సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,క్వాలిటీ మేనేజర్ శృతి డిపి యు సలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి అండగా పీఎస్ఆర్ ట్రస్టు 147 మందికి రూ.10 వేల చొప్పున అందజేత నేలకొండపల్లి,



నేటి శుభోదయ ::: ప్రతీ పేదవాడి కుటుంబానికి పీఎస్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 147 కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ. 10 వేల చొప్పున శుక్రవారం అందించారు. మృతుల కుటుంబాలను సందర్శించి...కుటుంబ సభ్యులను ఓదార్చి...ట్రస్టు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాజకీయాలకు అతీతంగా మృతుల కుటుంబాలకు ఆర్దిక సహాయం ను' అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆర్ధిక సహాయం ను అందిస్తాన్నారని అన్నారు. వారికి మంత్రి అండగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, పాకనాటి కన్నారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, తిగుళ్ల భవాని, వడ్లమూడి నర్సయ్య, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఆశోక్, కొమ్మినేని విజయ్ బాబు, కొమ్మినేని పుష్పావతి, కర్ల ఏసు, బోయిన కొండలు, అప్పారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసేందుకే ప్రగతి ప్రణాళిక

- అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి
- మెరుగైన సేవల కోసం ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాలి
- గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే 99 రోజుల కార్యాచరణ లక్ష్యం



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే గొప్ప కార్యక్రమమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్బులో జిల్లా స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అయినా తమ విధానాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. దీనివల్ల వివిధ శాఖల, ప్రజా ప్రతినిధుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. జూన్ 12న నిర్వహించనున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ముగింపు ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. తొలుత వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, సంక్షేమ, అభివృద్ధి ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సిపిఐ పక్ష కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో మాల మహానాడు దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు భారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల విముక్తి పోరాటాన్ని పరిశీలించినప్పుడు, మహాత్మా జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పెరియార్ వంటి మహనీయుల సరసన నిలిచే తెలంగాణ నేత భాగ్యరెడ్డి వర్మ. ఆయన కేవలం ఒక సంఘ సంస్కర్త మాత్రమే కాదు, అణచివేతకు గురైన ప్రజల్లో ఆత్మగౌరవాన్ని, రాజకీయ చైతన్యాన్ని రగిలించిన ఉద్యమకారుడు. శతాబ్దం క్రితమే కులవ్యవస్థ, అంటరానితనం, మహిళలపై దోపిడీ, భూస్వామ్య నిరంకుశత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేసిన తొలి దళిత-బహుజన నాయకుల్లో ఆయన ఒకరు. నిజాం సంస్థాన కాలంలో దళితులు అమానుష అవమానాలకు, వెట్టిచాకిరికి, సామాజిక బహిష్కరణకు గురవుతున్న పరిస్థితుల్లో ఆయన తన జీవితాన్ని ప్రజా చైతన్యానికి అంకితం చేశారు అని వచ్చిన వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లింగాల రవి, తోగరు భాస్కర్, కొట్టే నాగేందర్ పెరుమాళ్ల పల్లి శ్రీనివాస్ , దాసరి శ్రీను కామ ప్రభాకర్ కొరివి భాస్కర్ కొరివి దయానంద్ , పాలపాటి మిన్ను , పాగా యోనా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం -- అభివృద్ధి
# మహిళా సాధికారికతకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి,సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది వెయ్యి ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ఒక్కోటి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధిగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిర శక్తి మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు 163 కొత్త చికిత్సలను చేర్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 90 శాతం వైద్య సేవలు జిల్లాలోనే అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 వేల నర్సింగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 16 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మొత్తం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. సిబ్బంది, మందుల కొరతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సనత్‌నగర్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రిని జూన్ నెలలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తోందన్నారు. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక పాలన అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు. కార్యక్రమానికి ముందు మంత్రి, టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రదర్శించిన ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రోన్ సాంకేతికత తదితరాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సి.డి.సి చైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో రూప వెడ్స్ ప్రవీణ్ ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



(ప్రజా గొంతుక మహేశ్వరం మే 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో విఆర్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి చంద్రయ్య కూతురు రూప వెడ్స్ ప్రవీణ్ ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు దానప్ప గారి కిరణ్, పేయ్యాల మహేందర్, దండు కృష్ణ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## మహేశ్వరంలో 6వ వార్డులో హెచ్ఎండిఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు




( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో 6 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్,గ్రామపంచాయతీ సభ్యులు కడమోని స్వాతి ప్రభాకర్, షేక్ ఆజం, ఆకుల వీరిబాబు, రూకేష్ నాయక్, సున్నం స్వప్న కృష్ణ, స్వర్ణ గంటి సంజీవ, కాకి పరమేష్ ముదిరాజ్, పోల్కం సునీతా మహేందర్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, పేయ్యాల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం గ్రామ 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్,10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు గాజుల నరసింహ, కున శ్రీనివాస్, ఏపూరి వెంకటయ్య, షేక్ షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు తీవ్ర వ్యతిరేకత

-- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ.

భూమి కేటాయిస్తే రాజీనామాలకు సిద్ధం -- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక



(ప్రజాగొంతుక మహేశ్వరం మే 22:)సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంశం రంగారెడ్డి జిల్లా రాజకీయ,ప్రజా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. కొంగరకలాన్‌లో జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" జిల్లా స్థాయి సమావేశంలో ఈ సమస్య ప్రధాన అంశంగా మారింది. కొత్తూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలసి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించి,డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రంగా స్పందిస్తూ,ప్రజల ఆరోగ్యం,భవిష్యత్తును పణంగా పెట్టే నిర్ణయాలు తీసుకుంటే తామంతా రాజీనామాలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం,ప్రజల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకోరాదని,వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

## మహేశ్వరం అంగట్లో అక్రమ వసూళ్లు పట్టించుకోని అధికారులు




(ప్రజా గొంతుక మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారసంతలో నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు బాధపడుతున్నారు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల చిన్న రైతులు వారం సంతలో తాము పండించే కూరగాయలను అంగట్లో అమ్ముకోవడానికి వస్తున్నారు . వారి వద్ద నుండి తై బజార్ నిర్వాహకులు టమాట బాక్స్ కి 50 రూపాయలు సంచికి 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఉదయం రైతుల దగ్గర వసూలు చేసి సాయంత్రం అంగట్లో అమ్ముకునే వారి దగ్గర కూడా 150 రూపాయలు వసూలు చేస్తుంటే అడిగే వారు లేరన్నారు ఇదేంటి అని రైతులు ప్రశ్నిస్తే మేము లక్షలు పెట్టి కొన్నాము ఇలాగే వసులు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోతున్నామని ఆవేదన చెందుతున్నమని చెప్పారు. ఈ విషయమై రెండు వారాల ముందు మహేశ్వరం గ్రామపంచాయతీ సెక్రటరీ గారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతుల ఆవేదన చెందుతున్నారు ఎటువంటి వసతులు కల్పించకుండా సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా విధివిధానాల రూపొందించకుండా రైతుల పొట్ట కొడుతున్న దళారుల ఆగడాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు

## గౌరవ వేతనం రూ.26,000 చేయాలి

-- వివోఏ ల పోరాటానికి బీజేపీ మద్దతు.




(ప్రజా గొంతుక మహేశ్వరం మే 22:)రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఐకెపి వివోఏ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు బొక్క నరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ముఖ్యంగా వివోఏ లకు గౌరవ వేతనం పెంపు,ఉద్యోగ భద్రత కల్పించడం,పనిభారం తగ్గించడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివోఏల గౌరవప్రదమైన డిమాండ్లలో భాగంగా కనీస వేతనాన్ని రూ.26,000లకు పెంచడం, ఎస్ సి ఆర్ పి ఉద్యోగులను గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయడం,అర్హులైన వివోఏ లకు సిసి పదోన్నతులు కల్పించడం,సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించడం,ట్యాబ్ సౌకర్యం కల్పించడం,అలాగే జీఓ 58ను సవరించడం వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు టి.లక్ష్మణ్ ముదిరాజ్, రాష్ట్ర కిషాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు మాసన్న వెంకట్ రెడ్డి, పులిమామిడి గ్రామ ఉపసర్పంచ్ రాములు, యువమోర్చా నాయకులు సామల దయాకర్ రెడ్డి, ఢిల్లీ అనిల్ మరియు వివోఏ వర్కర్లు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేస్తున్న మక్తాల ఫౌండేషన్ సభ్యులు

ఎండ తీవ్రత తగ్గాలంటే ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి - మక్తాల జలంధర్ గౌడ్




సికింద్రాబాద్ : ఎండ తీవ్రత తగ్గాలంటే ప్రతి పౌరుడు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సికింద్రాబాద్ సోమసుందరః వీధిలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలంధర్ గౌడ్ మాట్లాడుతూ..... ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫౌం డేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మజ్జిగ స్వీకరించిన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తు ఇలాంటి సేవా కార్యక్రమాలని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకు. పోవాలని కోరారు. కార్యక్రమంలో జేవి. సూర్యప్రకాష్, హరికుమార్, ప్రసన్న కుమార్, మహేష్ పూజ. వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, సులోచన, నరేష్ కుమార్, కృష్ణ, శివ కుమార్, వెంకట మోహన్, కిరణ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## - రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు
## -దానివల్ల అగ్ని ప్రమాదాలకు అవకాశం ఇవ్వదు

- తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం పంట అవశేషాలను కాల్చవద్దు అనే అంశంపై రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూవేసవికాలంలో రైతులు తమ పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.అలాగే పొలాల సమీపంలో విద్యుత్ తీగలు, పొడి గడ్డి, చెట్లు ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా భారీ అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు.వేసవికాలంలో అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించి, ప్రమాదాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రైతులు కావాలని పంట అవశేషాలకు నిప్పు పెట్టినట్లుగా నిర్ధారణకు వస్తే కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చకుండా వాటిని ఒకే దగ్గర కుప్పగా వేసి సేంద్రియ వెలుగులు తయారు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని దీనిని రైతులు ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి మాట్లాడుతూ పంట విశేషాలను కాల్చడం వల్ల భూమిలో ఉన్న నత్రజని శాతం, సేంద్రియాలు, బలాలు దెబ్బతిని పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉందని కావున ఎవరు కూడా పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువులుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, ఎఈ ఓలు, రైతులు పాల్గొన్నారు.

## భార్యని కొట్టి ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తే తన భార్యని హత్య చేసినట్లు ఆరోపిస్తున్న బంధువులు



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోలు తండా గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. భార్యను తీవ్రంగా కొట్టి అనంతరం చున్నీతో ఉరివేసి హత్య చేసి దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోల్ తండాకు చెందిన బానోత్ శివాజీ మీనాక్షి దంపతులు 12 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు గత కొంతకాలంగా దంపతుల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.ఈ క్రమంలో గురువారం రాత్రి మరోసారి ఇద్దరి మధ్యన ఘర్షణ చేసుకుంది ఆ సమయంలో శివాజీ మీనాక్షిని తీవ్రంగా కొట్టాడని అనంతరం చున్నీతో ఉరివేసి చంపి దాన్ని ఆత్మహత్యగా చూపించే ప్రయత్నం చేశాడని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృత్యదేహాన్ని పరిశీలించారు. మీనాక్షి ఒంటిపై గాయాలు ఆనవాళ్లు గుర్తించినట్లు సమాచారం అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.కానీ అక్కడ స్థానికులు చెప్పే కథనాల ప్రకారం ఇంటిపై 80 లక్షలు లోన్ ఉంది, ఆమె పేరు మీద కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఉంది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యని చిత్రవద చేసి, చివరకు హత్య చేసినట్లు ఆరోపణ వెల్లు వెత్తుతున్నాయి.గతంలో భార్యను కింద పడేసి పిడిగుద్దులతో హింసించిన దృశ్యాలు చూపించి, భర్త శాడిజాన్ని చూపెట్టినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆమెను హత్య చేసి ఉరేసుకున్నట్టుగా చిత్రీకరించిన భర్త ఏమీ తెలియనట్లుగా పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం.ఇన్సూరెన్స్ డబ్బు కోసమే ఈ హత్య జరిగిందా? శివాజీ మనసులో మరి ఏదైనా దురుద్దేశం ఉందా అనే కోణంలో విచారణ జరపాలని కోరుతున్న మృతురాలి బంధువులు. ఈ విషయంపై పూర్తి సమాచారం తెలవాలంటే పోస్టుమార్టం రిపోర్టు వస్తే గాని హత్య జరిగిందా లేకపోతే ఆత్మహత్య తానే చేసుకుందా అనే పూర్తి సమాచారం తెలుస్తుందని స్థానికులు చెబుతున్నారు.

## దుబ్బచెర్ల గ్రామంలో
## స్మశాన భూమి అక్రమాలపై గ్రామస్థుల ఫిర్యాదు





( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎస్సీ మాదిగల స్మశాన వాటిక భూమిని అక్రమంగా వినియోగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ సర్పంచ్ లిల్లీమేరి భర్త ఏరువ స్లీవారెడ్డి మరియు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్సీ వర్గానికి చెందిన స్మశాన వాటిక భూమిని స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు నష్టం జరుగుతోందని, ఎస్సీ వర్గాల హక్కులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు గ్రామస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో గ్రామస్థులు ఎర్ర కృష్ణ, పొట్టగళ్ల అశోక్, ఎర్ర రాజు, నడ్డి నరేష్, నడ్డి నర్సింహ, పొట్టగళ్ల దేవేందర్, జాను నాయక్ తదితరులు కలిసి ఎంపీడీవో, ఎంఆర్వో, ఆర్డీవో, డీపీవోలకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతి భూమిపై జరిగిన అక్రమాలను వెంటనే పరిశీలించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూమిని తిరిగి గ్రామపంచాయతికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులపై విచారణ జరపాలని వారు కోరారు.

## సోషల్ మీడియా ఇన్
## ఫ్లుయెన్సర్లకు ప్రశంసా పత్రాల బహూకరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా సామాజిక మాధ్యమాల ద్వారా కృషి చేసిన సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు బహూకరించి సత్కరించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నగర మేయర్ ఉమారాణి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరుల చేతుల మీదుగా సామాజిక మాధ్యమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,రోడ్డు భద్రతా చర్యల గురించి విశేషంగా కృషి చేసిన దృష్ట్యా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లను సత్కరించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :తలసేమియా పేషంట్ల కోసం ఉద్యోగ సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్,హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించగా,పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు,అసోసియేషన్ ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.తలసేమియా రోగులను ఆదుకోవాలనే తపనతో రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని



ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,జిల్లా రెవెన్యూ అధికారిణి బి.గీత,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి,కలెక్టరేట్ ఎ.ఓ ప్రశాంత్ కుమార్,రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


## కలెక్టరేట్ లో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :దళిత మహిళలు,విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి పూలమాల వేసి నివాళులర్పించారు.జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ......దళితుల అభ్యున్నతికి దళిత మహిళల విద్యార్జన కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని అన్నారు.భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిణి రజిత,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని టీజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని గొల్లపల్లి, కొండాపూర్ గ్రామాలలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా జొన్నల కు ప్రభుత్వం రూ 2699 మద్దతు ధర కల్పించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్ష పాతి అని, రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరు తమ ధ్యానాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి పంట సాగు ధృవీకరణ,పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 72 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని సూచించారు. ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రభు, సొసైటీ చైర్మెన్ లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహ రెడి, నర్సింలు, వెంకటేశం గౌడ్, జాకీర్,ప్రభుదాస్ , విఠల్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న
## సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని వీఆర్ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు డప్పు మైసయ్య పెద్ద కుమారుడు ప్రవీణ్ ఎంగేజ్మెంట్ సందర్భంగా పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, , తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్, 14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, గ్రామస్తులు దానప్ప గారి కిరణ్, పేయ్యాల మహేందర్, దండు కృష్ణ, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు

- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం
- డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం..!- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 22 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్ చర్చనీయాంశంగా మారిందని కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ చేగుర్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మునుర్ పద్మారావు ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## ఎంఆర్సీ కమాన్‌పూర్ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో శారద



మంథని / కమాన్‌పూర్, మే - 22, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి శారద శుక్రవారం ప్రణాళిక సమన్వయకర్త మల్లేష్ గౌడ్‌తో కలిసి ఎంఆర్సీ కమాన్‌పూర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బంది హాజరు పట్టికలు, విధుల నిర్వహణ, కార్యాలయ పనితీరు, పెండింగ్‌లో ఉన్న పనుల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యాశాఖ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. పై అధికారుల నుంచి వచ్చే ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలని, ప్రతి పనిని నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల విద్యా అభివృద్ధికి సంబంధించి చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. కార్యాలయ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. అనంతరం స్థానిక జెడ్పీహెచ్ఎస్ కమాన్‌పూర్‌లో నిర్వహిస్తున్న వేసవి శిబిరం గురించి మండల విద్యాధికారి ద్వారా వివరాలు తెలుసుకున్నారు. శిబిరంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బోధనా విధానాలపై ఆరా తీశారు. శిబిరంలో జరిగే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సంబంధిత బృందంలో తప్పకుండా పంపించాలని సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా శిబిరంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, వారికి ప్రతిరోజూ అల్పాహారం అందించాలని ఆదేశించారు. శిబిరంలో విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వేసవి శిబిరాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఉపయోగపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ రవిరాజ్, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'స్పార్క్' కార్యక్రమంలో భాగంగా ఖాకీ కిడ్స్, పోలీసు సిబ్బందికి భవిష్యత్తుపై దిశానిర్దేశం
## చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లలు, పోలీసు సిబ్బంది వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధి సాధించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "స్పార్క్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఖాకీ కిడ్స్‌కు భవిష్యత్తులో ఉన్న అవకాశాలు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య సాధన, క్రమశిక్షణ మరియు వ్యక్తిత్వ వికాసంపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యంతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివితే విజయాన్ని సాధించడం సులభమని అన్నారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో సాంకేతికతను మంచికి వినియోగించుకొని విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. గడిచిన సంవత్సరాలకు చెందిన మోడల్ పేపర్లను రిఫర్ చేయాలని, క్రమం తప్పకుండా న్యూస్ పేపర్ చదివే అలవాటు పెంపొందించుకోవాలని తెలిపారు.ఖాకీ కిడ్స్‌కు మరింత ప్రోత్సాహం



అందించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్టడీ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా పోలీసు సిబ్బంది విధులతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. అర్హత కలిగిన సిబ్బంది కూడా సమయానుసారంగా చదివి పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని అన్నారు.ఈ "స్పార్క్" కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన ఖాకీ కిడ్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది, ఖాకీ కిడ్స్ మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో మహిళ గల్లంతు... పోలీసులకు ఫిర్యాదు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మామిడిపల్లిలో...22.05.2026న సాయంత్రం 16:00 గంటలకు చంద్రేశ్వరి సాహ్ (వయస్సు: 58 సంవత్సరాలు),తండ్రి: బేచన్ సాహ్,వృత్తి: ఏఎస్ఐ-సీఐఎస్ఎఫ్, నివాసం:సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్,మామిడిపల్లి గ్రామం,బాలాపూర్ మండలం,రంగారెడ్డి జిల్లా వారు ఫిర్యాదు అందజేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు తన భార్య కిరణ్ దేవి (వయస్సు: 54 సంవత్సరాలు),గృహిణి, మరియు ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. 21.05.2026న ఉదయం సుమారు 05:00 గంటలకు విధులకు వెళ్లిన ఫిర్యాదుదారు,అదే రోజు ఉదయం 10:00 గంటలకు తిరిగి ఇంటికి వచ్చినప్పుడు తన భార్య ఇంటిలో లేకపోవడం గమనించారు.తన పిల్లలను అడగగా,వారు లేచే సమయానికి తల్లి ఇంటిలో లేరని తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారు పరిసర ప్రాంతాలు మరియు బంధువుల వద్ద వెతికినా ఆమె జాడ తెలియలేదు.కిరణ్ దేవి మానసిక ఆరోగ్యం బాగోలేకపోవడంతో 2017 సంవత్సరం నుండి మందులు వాడుతున్నట్లు తెలిపారు.ఒక సంవత్సరం క్రితం కూడా ఇంటి నుండి వెళ్లిపోయి మూడు రోజుల తరువాత కనిపించిన సంఘటన ఉన్నట్లు పేర్కొన్నారు.మిస్సింగ్ మహిళ వివరాలు:చర్మవర్ణం: తెలుపు, ముఖం: గుండ్రంగా, ఎత్తు: సుమారు 5 అడుగులు, భాషలు: హిందీ మరియు మైథిలి మాత్రమే మాట్లాడగలదు.ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి వేడుక

### సమిష్టి కృషితో సత్వర ప్రగతి సాధిద్దామని ఎమ్మెల్యేల పిలుపు
### స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు విధులు,అధికారాలపై కలెక్టర్ దిశానిర్దేశం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి సమావేశాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి,నగర మేయర్ ఉమారాణి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,డీఆర్ఓ గీత,అన్ని శాఖల అధికారులు,సర్పంచ్ లు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జయజయహే తెలంగాణా గేయాలాపనతో సమావేశానికి శ్రీకారం చుట్టి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు తమతమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల గురించి నివేదిక చదివి వినిపించారు.పంట రుణాల మాఫీ,రైతు భరోసా,రైతు బీమా,సన్నాలకు బోనస్ చెల్లింపు,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,రేషన్ కార్డుల పంపిణీ,గృహజ్యోతి,చేయూత పెన్షన్లు,స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాల అమలు వల్ల జిల్లాలో ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలను వెల్లడించారు.వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ నుండి ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న అల్పాహారం పథకం,ఇంటర్మీడియట్ కాలేజీలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు,తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు తదితర అంశాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ......గడిచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రగతి,ఇకముందు చేపట్టబోయే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ పాలనలో వారిని భాగస్వాములు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.99 రోజుల స్పష్టమైన కార్యాచరణతో గ్రామ స్థాయి నుండి,మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు సమావేశాలు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.అధికారులు,ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ,ప్రజలను భాగస్వాములు చేసి సమిష్టిగా కృషి చేసినప్పుడే సత్వర ప్రగతి సాధ్యపడుతుందని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంట మార్పిడి దిశగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.పంటల సాగులో క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి,సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని,తద్వారా ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించినవారు అవుతారని అన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ......అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే తపనతో మొదటి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని,త్వరలోనే రెండవ విడతగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని,నిబంధనలను సైతం సడలించడం జరిగిందని వివరించారు.రైతులను ఆదుకోవాలనే కృత నిశ్చయంతో కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేసి వరి ధాన్యం,ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సేకరించడం జరిగిందని గుర్తు చేశారు.మండుటెండలను సైతం లెక్క చేయకుండా జిల్లాలో అధికార యంత్రాంగం 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని,చక్కటి సమన్వయం,సమిష్టి కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అభినందించారు.రైతులు కూడా సంప్రదాయ వరి సాగుకు బదులు అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు.నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ......ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కృషి జరగాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికి చేరినప్పుడే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని,ఈ దిశగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు.ప్రత్యేకించి నిజామాబాద్ నగరంలో అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు విషయంలోనూ అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ......స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ హక్కులు,బాధ్యతలను గుర్తెరిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.ప్రత్యేకించి మహిళా సర్పంచ్ లు,కార్పొరేటర్ లు,కౌన్సిలర్లు సమర్థవంతంగా పని చేస్తూ,తమకు లభించిన అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,కుటుంబ సభ్యుల జోక్యానికి తావులేకుండా చూసుకోవాలని హితవు పలికారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు.ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే పనులను చేపట్టి,సకాలంలో అవి పూర్తయ్యేలా చొరవ చూపాలని,నిధులను పూర్తి స్థాయిలో సక్రమంగా వినియోగం అయ్యేలా చూడాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు,రేషన్ కార్డులు,బీమా పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు.నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,డిప్యూటీ మేయర్ సల్మా తహ సీన్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ కార్మికుల న్యాయపరమైన సమస్యల టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి




( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి నెంబర్ దీప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... భవన నిర్మాణ రంగంలో అత్యంత కీలకమైన సెంట్రింగ్ కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం మే 22, 23 తేదీలలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టనున్న భారీ ధర్నా కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంబర్ టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి కి అందజేస్తున్న రామకృష్ణ పురం డివిజన్ సెంట్రింగ్ కార్మిక సంగం అధ్యక్షులు గాలయ్య ఉపాధ్యక్షులు పాష జనరల్ సెక్రెటరీ మహేందర్,రాజు, మల్లేష్, గణేష్, యాదయ్య, అభాసు, జాకీర్, శ్రీను, యేసు తదితరులు..

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జయప్రదం చేద్దాం

### రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయండి
### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మే 22:జూన్ 13, 14 తేదీలలో షాద్నగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ పేరుతో పేదల భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు దున్నుతున్న భూములకు హక్కులు కల్పించాలని, ఇల్లు లేని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజలపై భారాలు మోపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా పనిచేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, దున్నేవానికి భూమి ఇవ్వాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఆసరా, వితంతు, వికలాంగుల పెన్షన్లు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కార్మికుల కోసం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయడానికి ఈ జిల్లా మహాసభలను షాద్నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, కాకి రమేష్, సహాయ కార్యదర్శులు కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## నవనాథ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :శుక్రవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో నవనాథ్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షులుగా డాక్టర్ సుంకరి గంగా మోహన్,కార్యదర్శిగా మేకల దినేష్, ఉపాధ్యక్షులుగా షికారి శ్రీనివాస్,కోశాధికారిగా రాజేందర్,అజీమ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వారికి ఆర్మూర్ పట్టణ ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టు శాలువతో,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఇందారపు రాజు,ఆరుట్ల అరవింద్,గంగారం,శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# ప్రజా పాలనతో ప్రజా సమస్యలకు పరిష్కారం

### షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పదేళ్ల కాలంలో రాష్ట్రం అస్తవ్యస్తం.. ప్రక్షాళనలో భాగమే ప్రజా పాలన.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక పై కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎమ్మెల్యేలు

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో, గ్రామాలలో సమస్యలను నిర్మూలించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అవతరించిందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, గాంధీ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రామ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. 99 రోజుల ఈ ప్రణాళికా కార్యక్రమం ఎలా సాగుతుంది అన్నదానిపై చర్చలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు మాట్లాడారు. చిత్తశుద్ధితో పనిచేసే విజయవంతంగా ఈ ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా మాట్లాడారు.

### పదేళ్లలో రాష్ట్రం అధోగతి పాలు



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజల ముందు పెట్టి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ప్రశంసించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయినందుకు గ్రామాలు పట్టణాలలో ఉండే సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సిద్ధ శుద్ధితో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల సమక్షంలో, అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి పరిష్కారం వైపు వేగంగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తారని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధులలో, అధికారులలో జవాబుదారీతనం ఉంటేనే ప్రజా పాలన విజయవంతం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో వాస్తవానికి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు నిధులు అందజేయక సర్పంచులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అలాంటి సమస్యలు తీసుకురాదని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు సహకరించి ప్రజాపాలనను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. రాష్ట్రంలో వార్డులు మొదలుకొని జిల్లా కేంద్రాల వరకు ఆశించిన మార్పులు రావాలంటే ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..

## శీనన్న మీరైనా సాయం చేయరూ

### - కొడుకే మోసం చేశాడంటూ తల్లి ఫిర్యాదు- కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు కనికరించలేదంటున్న ఓ వృద్ధురాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: కన్న కొడుకు తన భార్య పిల్లలతో కలిసి తనను మోసం చేసి తన భూమి ఆక్రమించుకొని అక్రమ మార్గంలో పాస్ పుస్తకాలు పొంది తనను హింసిస్తున్నారంటూ మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలోని కలెక్టర్ కార్యాలయం వరకు కాళ్లు అరిగేలా తిరిగిన స్పందించడం లేదంటూ, శీనన్న మీరైనా నాకు సాయం చేయరూ 80 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డికి వేడుకుంటున్న ఘటన మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు జోగుపర్తి బుచ్చమ్మ తెలిపిన వివరాల ప్రకారం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన తన కుమారుడైన జోగుపర్తి వెంకటేశ్వర్లు అతని భార్య శ్రీదేవి కలిసి తన భర్త నారాయణ (లేటు)పేరు మీద ఉన్నటువంటి స్థిరాస్తులను తనకు తెలియకుండా కొడుకు పిల్లల పేర్లు మీద నమోదు చేయించుకుని పట్టాదారు పాసుపుస్తకాలను అక్రమ మార్గంలో పొంది తనను హింసిస్తున్నారు అంటూ ఫిర్యాదులు పేర్కొంది. అంతేకాకుండా వృద్ధాప్యంలో తన పోషణ భారం కూడా చూడకుండా కనీసం కనికరం లేకుండా ఇంటి నుండి గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు గ్రామంలోని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు చేసిన తన కుమారుడు ప్రవర్తనలో మార్పు రాలేదని, ఇదే విషయాన్ని మండల తహసిల్దార్ కి, రెవిన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం అని, చేసేది ఏమీ లేక ఈ వృద్ధాప్యంలో చివరి ప్రయత్నం గా మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. పేదల పెన్నిధిగా చెప్పుకునే శీనన్నైనా తన సమస్యను పరిష్కరించాలని జోగుపర్తి బుచ్చమ్మ కోరుకుంటుంది.

## మన్నాన్ పల్లి నుండి మహేశ్వరం ఇన్సులేటర్ లైన్ ఫెయిల్ రంగంలోకి మహేశ్వరం ఏఈ చక్రపాణి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మన్నాన్ పల్లి నుండి మహేశ్వరం ఇన్సులేటర్ లైన్ ఫెయిల్ కావడంతో వెంటనే స్పందించిన మహేశ్వరం ఏ ఈ చక్రపాణి సిబ్బందిని అక్కడికి పంపించి విద్యుత్ సమస్య లేకుండా చేయడం జరిగింది అర్థరాత్రి సైతం ఈ మధ్యకాలంలో మహేశ్వరం మండల కేంద్రంలో చాలా గ్రామాలలో వైర్లు తెగిపోవడంతో.. మహేశ్వరం ఏ ఈ చక్రపాణి దగ్గరుండి పనులు చేయిస్తున్నందుకు మహేశ్వరంల మండల కేంద్రంలోని పలు గ్రామాల ప్రజలు మహేశ్వరం ఏఈ చక్రపానికి ప్రత్యేకమైన తెలియజేస్తున్నారు

## కేశంపేట మండలంలో సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన

### కేశంపేట మండలంలోని సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు
### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందచేత



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయం ప్రతినిధి, మే 22:ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో కేశంపేట్ మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కే. శ్రీశైలం,పుట్టోని గూడ గ్రామానికి చెందిన బి.నర్సింహులు, కొత్తపేట గ్రామానికి చెందిన ఎం.యాదగిరి,డి.రజిత,సంతాపూర్ గ్రామానికి చెందిన ఎన్ .మల్లేష్, కాకనూర్ గ్రామానికి చెందిన కే .శివశంకర్, ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కే. దిపాల్, బైర్కాన్ పల్లి గ్రామానికి చెందిన సి.జంగయ్య మరియు ఎస్ .లక్ష్మి తదితరులకు మంజూరైన 2,86,500 విలువగల చెక్కులను కేశంపేట మండల సర్పంచులు మరియు బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు వారి గ్రామంలో అందచేశారు ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి కాకనూర్ సర్పంచ్ బుడ్డోళ్ల రాజు భైఖాన్ పల్లి సర్పంచ్ భైకాని శమంతా యాదయ్య మాజీ సర్పంచ్ లు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి, కాంలేకర్ నవీన్ కుమార్,యాదగిరి రావు ప్రభాకర్ రెడ్డి,కృష్ణయ్య,జగన్ నాయక్,జరుపుల రాజు నాయక్,మాజీ ఎంపీటీసీ రమాదేవి, కోటేశ్వర్ బి ఆర్ ఎస్ నాయకులు యాదయ్య యాదవ్,తుకారాం నాయక్, శివ యాదవ్,జగన్ రెడ్డి,కృష్ణ,అశోక్, సిమల శ్రీనివాస్,సూరమోని శంకర్, మొటే పార్వతలు,శ్రీశైలం,ఆంజనేయులు, అల్వాల శేఖర్,మరియు ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## వేసవికాలం దృష్ట్యా నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు



మంథని,మే-22,నేటి శుభోదయం: మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వేసవి కాలము దృష్ట్యా నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా మంథని పట్టణంలోని 7వ వార్డు నాయి బ్రహ్మణ వీధిలో నీటి బోరు, 1వ వార్డు శ్రీపాద కాలనీ లో సింటేక్స్ టాక్ ప్రారంబోత్సవం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో స్థానిక కౌన్సిలర్స్ జంబోజు శ్రీమతి, కుర్ర లింగయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ....వేసవి కాలములో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగిందని తెలిపారు. నీటి సమస్యను తొలగించినందుకు వార్డు ప్రజలు చైర్మన్ కు, పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు లింగయ్య, కమల్, స్రవంతి, శ్రీలత, శ్రీమతి, రజిత, నిహారిక, రాజు, వంశీధర్ తో పాటు ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా,నగర మైనారిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :))ఏఐసీసీ,టిపిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా,నగర మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ పదవి ఎన్నిక ప్రక్రియలో భాగంగా జిల్లా మైనారిటి సెల్ పరిశీలకులు మొహమ్మెద్ మోయిన్ తేదీ 25-05-2026 సోమవారం నిజామాబాద్ విచ్చేస్తున్నారు.కావున ఆసక్తి గలవారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి పూర్తి బయోడేటాతో ఉదయం 11:00 గంటల నుండి దరఖాస్తు చేసుకోవాలని నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.

# ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పని చేయాలి

**అర్బన్ పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...**

**ప్రగతి ప్రణాళిక జిల్లా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అన్ని శాఖల అధికారులు అర్బన్ విషయంలో ప్రతి పథకంపై దృష్టి సారించాలని సూచించారు.నివేదికలు ఇస్తున్నారు కానీ 99 రోజుల్లో ఏం చేశారో చెప్పలేదన్నారు.ప్రతి శాఖ నివేదికలు ఒకలా ఉంటే క్షేత్రస్థాయిలో ప్రగతి మరోలా ఉంటుందన్నారు.నిజామాబాద్ అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా నూతన బస్టాండ్ నిర్మాణం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కేటాయింపు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇలా అనేకం ఉన్నాయన్నారు.ముఖ్యంగా యూజీడీ వర్క్ నత్తనడకన కొనసాగుతుందన్నారు.జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో జరుగుతున్నంత వేగంగా అర్బన్ లో పథకాలు అందడం లేదన్నారు.



# భూ బకాసురుల కబంధ హస్తాల్లో వాగులు, కాలువలు

**క్షేత్రస్థాయిలో కనుమరుగవుతున్న చెరువులు చెక్ డాంలూ**


**జీవవైవిధ్యంలో చెరువులు కుంటల పాత్ర ప్రధానమైనది**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 22 :షాద్ నగర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో చెరువులకు వెళ్లే వాగులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి. అవి కాస్త వెంచర్లు, గోదాములు, భారీ షెడ్లుగా మారీ పోతున్నాయి. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే కుంటలు తమ ఉనికినే కోల్పోతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల ప్రకారం టోపో షీట్ లలో వాగులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అస్తిత్వం ప్రమాదంలో పడుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అధికారుల నిర్లక్ష్యానికి అవినీతి తోడవడంతో చెరువులకు ప్రధాన మార్గాలైన వాగు ప్రాంతాలు కనుమరుగై పోతున్నాయి. ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో అదానీ కంపెనీ నిర్వాహకులు ఏకంగా తమ అవసరాల కోసం తవ్విన మట్టిని పెద్ద పెద్ద వాగులలో వేసి నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసేశారు. రోడ్డు పక్కనే కళ్లకు కనిపిస్తున్నా , ఇంతమేర వాగులను పూర్తిగా నిర్వీర్యం చేసినా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూసిన పాపాన పోలేదు. గ్రామస్తులు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన అదానీ కంపెనీ యాజమాన్యశీపై చర్యలు తీసుకోకపోవడం స్థానికులను విస్మయానికి గురిచేస్తుంది. ఇదిలా ఉండగా ఇరిగేషన్ శాఖ అధికారుల అలసత్వం కబ్జారాయులకు వరంగా మారింది. రియల్ వ్యాపారుల కారణంగా వందల ఏళ్లనాటి చరిత్ర కలిగిన గొలుసు కట్టు చెరువులు కుంటలు యదేచ్ఛగా కనుమరుగవుతున్నా యి. ఫిర్యాదు చేస్తే అధికారులు చర్యలు తీసుకోకుండా వారికి కనీసం నోటీసులు కూడా ఇవ్వలేకపోతున్నారని మండిపడుతున్నారు. ఫరూఖ్ నగర్ మండలం లోని రాయికల్, ఎలికట్ట, చించోడ్, చౌలపల్లి గ్రామాలతో పాటుగా నందిగామ మండలం లోని మామిడిపల్లి, మొదలగూడ, చెగుర్, నర్సప్ప గూడ గ్రామాలలో వాగులు కాస్త రియల్ ఎస్టేట్ వెంచర్లుగా, బారీ షెడ్ల ఏర్పాటులో చాలా వరకు ఆక్రమణకు గురయ్యాయి. అయినా అధికారుల్లో చలనం మాత్రం కలగడం లేదనే విమర్శలున్నాయి. నందిగామ మండలం మొదళ్లగూడ గ్రామ శివారులో భారీ నీటి ప్రభావం వచ్చే వాగుకు అడ్డంగా రియల్ వ్యాపారులు ప్రహరీ గోడను నిర్మించారు. ఈ విషయాన్ని పత్రికలు వెలుగులోకి తేవడంతో ఇరిగేషన్ రెవిన్యూ శాఖల అధికారులు హడావుడి చేసినా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ భూమ్ ఉండటంతో భూములకు విపరీతమైన విలువ పెరగడంతో గ పెద్ద ఎత్తున చెరువులు కుంటల ఆక్రమణకు గురవుతున్నాయని చెరువులు కుంటల విధ్వంసం చేసే వారిపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని దీనిని బట్టే కబ్జారాయుళ్ల, అధికారుల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల తీరు కంచే చేను మేసినట్లుగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు జల వనరులను కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులతో కలిసిపోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**దత్తాయపల్లి లబ్ధిదారునికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేత**



కేశంపేట, నేటి శుభోదయ:షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన కాసన్నగారి శ్రీశైలంకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి రూ.30 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన చెక్కును గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి లబ్ధిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పోమల్పల్లి సర్పంచ్ సప్న భూపాల్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, తూర్పుగడ్డ సర్పంచ్ తనయుడు తుకారాం పాల్గొన్నారు. అలాగే మామిడిపల్లి యాదయ్య, కానుగుల శ్రీనివాసులు, గంట్లవెల్లి భూపాల్, అంజయ్య, జానయ్య, రవి యాదయ్యతో పాటు గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు హాజరై లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యవసర వైద్య, కుటుంబ అవసరాల సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. లబ్ధిదారుడు శ్రీశైలం ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తాయి

**పరిశ్రమలలో పనిచేసే కార్మికులని మూడు జోన్లుగా ప్రకటించడి.పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కూడా మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం:వనంపల్లి జైపాల్ రెడ్డి**




రాజేంద్ర నగర్,మే22(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సచివాలయంలో విలేకరుల సమావేశం పెట్టి కార్మికులకు కనీస వేతనాలు పెంచుతున్నామని ప్రకటించడం జరిగింది.కార్మికులు అందరూ ముఖ్యంగా అర్థం చేసుకునేది ఏమనగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పారిశ్రామిక వాడలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలు వర్తిస్తాయి.రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల కార్మికులకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కనీస వేతనం 16 వేల రూపాయలు ప్రకటించడం జరిగింది.కనీస వేతనంలో ఈఎస్ఐ,పిఎఫ్ కట్టయి కార్మికులకు చేతికి వచ్చేది 13 వేల రూపాయలు మాత్రమే గ్రేటర్ హైదరాబాదులో బ్రతకాలంటే కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 20000/-రూపాయలు పెంచామని చెప్పుకుంటున్నదంతా డబ్బానే ఐస్కిల్డ్ కార్మికునికి మాత్రమే ఈ యొక్క వేతనం అమలవుతున్నది.మున్సిపల్ కార్పొరేషన్ అంటే హైదరాబాద్ పరిధిలో నైపుణ్యం లేని కార్మికులు(అనుస్కిల్డ్) ఒక కార్మికుని కుటుంబం బ్రతకాలంటే కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి.ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు ఎవరి ప్రయోజనాల కోసం దాగి ఉన్నదో అర్థం చేసుకోవాలి,కార్మిక వర్గం బడా పెట్టుబడిదారుల కొమ్ము కాయడానికే ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది.రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో అంటే మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్, గ్రామపంచాయతీ,వాటర్ వర్క్స్,ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ,పారిశుద్ధ్య కార్మికులు,ఎలక్ట్రిషన్ల, డ్రైవర్ల, కంప్యూటర్ ఆపరేటర్స్,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్,మలేరియా డిపార్ట్మెంట్,ఏ ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే కార్మికులకు మాత్రం వర్తించదు,రాష్ట్ర మున్సిపల్ శాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరనే ఉన్నది.ఈరోజు వరకు ఏ నిర్ణయము తీసుకోలేదు.ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ పిఆర్సి ప్రకటించి అమలు చేస్తుందో అప్పుడు వారికి వచ్చే మినిమం బేసిక్ వేతనం కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులకు అమలు చేస్తారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండోవ పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో పనిచేసే కార్మికులు సుమారు 90వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారు.ఇప్పటికైనా కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని రాష్ట్రంలోని అని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.దేశంలో రాష్ట్రంలోనీ నిత్యవసర వస్తువుల పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయాలి.మున్సిపల్ కార్మికులు రాష్ట్రంలో జీతాలు పెరిగావని అనుకుంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిన్న పెంచినటువంటి వేతనాలు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తాయని అర్థం చేసుకోగలరు.

# నెక్కొండ రైల్వే బ్రిడ్జి, అధికారులతో కలసి పరిశీలించిన

**: ఎమ్మెల్యే దొంతి**

**-ప్రజలకు,వ్యాపారస్తులకు తొలగనున్న ఇబ్బందులు**



వరంగల్ ప్రతినిధి : మే 22 (నేటి శుభోదయ):నెక్కొండ కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యలు త్వరలోనే పరిష్కార మార్గం చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి సైడ్ గోడలు ఎత్తుగా ఉండటంతో ప్రజలు,వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు రైల్వే,అధికారులు,రెవిన్యూ,అర్ అండ్ బి అధికారులతో ఉమ్మడిగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నెక్కొండ కేంద్రంలో ఉన్న రైల్వే లో అండర్ బ్రిడ్జి సైడ్ గోడలు తొలగించాలని ప్రజలు కోరతున్నారని,తద్వారా రోడ్డు వెడల్పు చేయాలని రైల్వే అర్ అండ్ బి శాఖ వారిని ఆదేశించారు. తదనుగుణంగా నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు.అదే విధంగా నెక్కొండ రైల్వే స్టేషన్ లో పలు సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి,రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజిరెడ్డి,ఆర్ అండ్ బీ ఈఈ రాజేందర్,నాయకులు , మండల అధికారులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితాలో సరిచేసే ప్రత్యేక తనిఖీ కార్యక్రమం



రాజేంద్రనగర్,మే22(నేటి శుభోదయ):మైలార్దేవ్పల్లి డివిజన్ 117 టీఎన్జీవోస్ కాలనీలో పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు ఆడికే రాజు మాట్లాడుతూ..శ్రీ అనేది ఓటరు జాబితాలో సరిచేసే ప్రత్యేక తనిఖీ కార్యక్రమం అని అన్నారు.దీనివల్ల అర్హులకు మాత్రమే ఓటు హక్కు ఉండేలా చేస్తుంది అన్నారు.ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ బిఎల్ ఎలో నాయకులు గూడూరి ఆంజనేయులు,బల్ల శ్రీనివాస్ యాదవ్,అడిగ మహేందర్,శ్రావణ్ కుమార్,సాయి కుమార్,రామకృష్ణ,నందు,ఐధాన్ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సెంట్రల్ జైలులో "మూలాఖత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్" ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్ర కారగారంలో మూలాఖత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ ను సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉదయ కృష్ణ,సబ్ జైలర్ మన్మధ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉదయ కృష్ణ మాట్లాడుతూ....జైలులో ఉన్న ఖైదీలను కలవడానికి వచ్చే వారి కోసం హెల్ప్ డెస్క్ హెల్ప్ ఫుల్ గా ఉంటుందని తెలిపారు.జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఖైదీలు,కోర్టుల ద్వారా శిక్షకు గురి కాబడిన ఖైదీల బంధుమిత్రులు మూలాఖత్ కు రావడం జరుగుతుందని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖైదీలతో మూలాఖత్ కు వీలు కల్పిస్తామని అన్నారు.ఖైదీలకు,వారిని చూడటానికి వచ్చేవారికి మధ్యవర్తిగా ఉండి హెల్ప్ డెస్క్ పని చేస్తుందని పేర్కొన్నారు.మూలాకత్ కు వచ్చే వారిలో అత్యధికులు నిరక్షరాస్యులు ఉంటారని వారికి మూలాకత్ దరఖాస్తు నింపి సహాయం చేస్తారని ఆయన తెలిపారు.ఇంకా ఏదైనా న్యాయ సహాయం అందిచడానికి సహాయకారులుగా హెల్ప్ డెస్క్ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.జైలు మూలాకత్ గదిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.మూలాకత్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ లో ఇద్దరు న్యాయసేవ సంస్థ ప్యానల్ న్యాయవాదులు,జైలర్,మరో ముగ్గురు పారా లీగల్ వాలంటీర్స్ సభ్యులుగా ఉంటారని ఆయన వివరించారు.హెల్ప్ డెస్క్ ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మహమ్మద్ షాదుల్ల,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శుభం,ప్యానల్ న్యాయవాదులు లక్ష్మి నారాయణ,ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలించాలి

**కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

**అఖిలపక్ష పోరాటానికి సిద్ధం: తోటకూర వజ్రేష్ యాదవ్**




శామీర్ పేట, మే, 22,నేటి శుభోదయ:జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డ్ను వెంటనే తరలించి స్థానిక ప్రజలను కాలుష్య సమస్యల నుంచి రక్షించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా ప్రెస్క్లబ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాంకీ సంస్థ నిర్లక్ష్యం వల్ల జవహర్ నగర్ ప్రాంత ప్రజలు చెత్త కుప్పలు, దుర్వాసన, కలుషిత నీటి మధ్య జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ తరలింపు కోసం జేఏసీ చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి సమావేశమైనట్లు వెల్లడించారు. సమస్యపై సీఎం సానుకూలంగా స్పందించి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం ఉదయం ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి డంపింగ్ యార్డ్ను పరిశీలించినట్లు తెలిపారు.హైదరాబాద్ నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్త మొత్తం జవహర్ నగర్కే తరలించడం వల్ల పరిస్థితి అదుపు తప్పిందన్నారు. రోజుకు ఐదు టన్నుల మేర ఉండాల్సిన చెత్త ప్రస్తుతం దాదాపు పది టన్నులకు చేరుతోందని చెప్పారు. రాంకీ సంస్థ చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జవహర్ నగర్, బాలాజీనగర్ ప్రాంతాలు తీవ్ర కాలుష్యానికి గురయ్యాయని, శామీర్పేట్, ఎదులాబాద్ చెరువులు కూడా కలుషితమై పశువులు, చేపలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.నగరంలోని చెత్తను ఒకే ప్రాంతానికి తరలించడం వల్ల రవాణా వ్యయం కూడా పెరుగుతోందని, ప్రభుత్వం ప్రాంతాల వారీగా కొత్త డంపింగ్ యార్డ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే నాలుగు ప్రాంతాలను గుర్తించినప్పటికీ మరో ఆరు ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్లు అవసరమని అభిప్రాయపడ్డారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పూర్తిగా తరలించే వరకు ప్రజా ఉద్యమానికి అండగా నిలుస్తానని, అవసరమైతే అన్ని పార్టీలతో కలిసి పోరాటం చేస్తానని వజ్రేష్ యాదవ్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు, ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కంతం శిరీషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల గోస-ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి-చలసాని విష్ణుమూర్తి



రాజేంద్ర నగర్,మే 22(నేటి శుభోదయ):రైతులు ఆరుగాళం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి ఎంతో కష్టపడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని టి ఆర్ ఎస్ (తెలంగాణ రక్షణ సేన)పార్టీ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జీ చలసాని విష్ణుమూర్తి ఆరోపించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పరిస్థితి అత్యంత దయానీయంగా ఉందన్నారు.శుక్రవారం అయన ఓ ప్రకటనలో ప్రభుత్వ తీరును ఎండగట్టారు.సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు.మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించిన 50% కూడా కొనుగోలు చేయకపోగ ధాన్యం నాణ్యతా ప్రమాణాల పేరుతో, ఆరబెట్టిన ధాన్యంపై కూడా 'తేమ ఎక్కువ ఉంది' అని సాకు చెబుతూ క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు.?కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం త్రాగునీరు,నిలవనీడ లేక రైతులు,కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అకాల వర్షాల భయంతో ధాన్యం ఎక్కడ తడిసిపోతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీసం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులో లేవన్నారు. ఒకవేళ ధాన్యం విక్రయించినా,రైతు ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వం సన్న రకం వరిని పండించే రైతులకు క్వింటాకు రూ. 500 అదనపు బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరగా జమ చేయాలన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి,అవసరమైనంత మేర గన్నీ బ్యాగలు అందించడంతో పాటు రైతులను వేధించే మిల్లర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను కూడా గట్టుకొని ఆందోళనలను చేస్తామన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బస్వరాజ్ శ్రీనివాస్ ను కలిసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్




కేశంపేట్,మే 22(నేటి శుభోదయ):హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న బస్వరాజ్ శ్రీనివాస్ ను కలిసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు జరుపుల రాజు నాయక్.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ..సినన్నకి ఇలాటి పదవులు వొస్తుంటావి పోతుంటవీ కానీ ఆయన చేసిన పనులు సేవాకార్యక్రమాలు మరెన్నో ఉన్నాయి. ఆయన మెగాస్టార్ చిరంజీవికి స్నేహితుడు,అలాగే ఆయన మాకు చిరంజీవి అబిమానులకు స్పూర్తి ఆయనకు పదవి రావడం చాలా సంతోషంగా ఉంది కానీ పదవి ఉన్న లేకున్నా ఆయన అందరివాడు జనసేన పార్టీకి అఖిల భారత చిరంజీవి యువత కు ఉన్నా అనుబంధం బసవరాజ్ సిన్ననది ఆయన ప్రజల మనసి జన సేవకుడు అందరు బాగుండాలి,అందులో నేనుండాలి అనే వ్యక్తి మ బసవజ్ అన్న ది.ఈకార్యక్రమంలో పట్నం కుమార్,జంగా శేఖర్ యాదవ్,తోకల నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పాల్గొన్న

**-సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తాం**




వరంగల్ ప్రతినిధి మే 22 (నేటి శుభోదయ)ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,ప్రజలను భాగస్వామి చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేయాలని, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా.నర్సంపేట దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం శుక్రవారం వరంగల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వివిధ అధికారులతో కలసి పురపాలక సంఘం నర్సంపేట కమిషనర్,మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా. చైర్ పర్సన్ మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తామని అన్నారు..వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించడం జరుగుతుందనీ..ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను లబ్ధిదారులకు చేకూర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని..అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి..అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్తామని మరియు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ట్రాన్స్ ఫార్మర్స్ దొంగలు అరెస్ట్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 22 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు తేదీ:21.05.2026 గురువారం సాయంత్రం రెంజల్ ఎస్ఐ తన సిబ్బంది తో కలిసి సాటాపూర్ బై పాస్ వద్ద వాహనాల తనికి చేయుచుండగా 5 గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ లపై అనుమనస్పదంగా వస్తు పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వాళ్ళను పట్టుకొని తనిఖి చేయగా వాళ్ళ వద్ద ఒక గన్ని బ్యాగ్ లో ట్రాన్స్ ఫార్మర్ కాపర్ కాయిల్స్ ఉన్నాయి.వాళ్ళను విచారించగ మెదక్,బోధన్ కు చెందిన వ్యక్తులుగా గుర్తించి గత రెండు సం.రాల నుండి 5 గురు వ్యక్తులు ఒక గ్యాంగ్ గా ఏర్పడి మొత్తం (64) ట్రాన్స్ ఫార్మర్ లను డ్యామేజ్ చేసి వాటిలోని కాపర్ కాయిల్ లను దొంగతనం చేశారని తెలిపారు.అందులో నిజామాబాద్ జిల్లా లో రెంజల్,బోధన్ రూరల్,బోధన్ టౌన్,వర్ని, కోటగిరి, నిజామాబాద్ రూరల్,మోపాల్,డిచ్ పల్లి,జక్రాన్ పల్లి,ఇందల్వాయి ఏరియాలలో మొత్తం 38 ట్రాన్స్ఫుర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు, కామారెడ్డి జిల్లా లో కామారెడ్డి, బాన్సువాడ,పిట్లం, మద్నూర్, భిక్నూర్, యెల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, పెద్ద కొడపగల్ ఏరియాలలో మొత్తం 20 ట్రాన్స్ఫుర్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు,మెదక్ జిల్లాలో మెదక్ రూరల్,చేగుంట, వెల్దుర్తి ఏరియాలలో మొత్తం 4 ట్రాన్స్ఫుర్మర్ కాపర్ కాయిల్స్




దొంగతనాలు,సిద్దిపేట జిల్లా లో అక్కన్నపేట ఏరియాలో మొత్తం 2 ట్రాన్స్ఫార్మర్ కాపర్ కాయిల్స్ దొంగతనాలు చేసినారు.దొంగతనం చేసిన కాపర్ కాయిల్ లను బోధన్,నిజామాబాద్,మేడ్చల్ కు చెందిన స్క్రాప్ షాప్ వాళ్ళకు అమ్ముకుంటున్నారని తెలిపారు.వారి వద్ద నుండి 80 కిలోల కాపర్ కాయిల్స్,మూడు బైకులు,నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసును చేదించడంలో బోధన్ ఎసిపి పి.శ్రీనివాస్,నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,సిసిఎస్ ఇన్స్పెక్టర్ సాయినాథ్,రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్,బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందేర్ రెడ్డి,సిసిఎస్ ఎస్ఐ విట్టల్, సిసిఎస్ నిజామాబాద్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్,హెచ్పిఎల్-కానిస్టేబుల్ రవి,విశాల్,హెచ్పిఎల్ పార్టీ కానిస్టేబుల్ జి.కృష్ణ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించడం జరిగింది.

# వృద్ధురాలిపై కోతుల దాడులు

### కోతుల బెడద నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి



మంథని, మే-22, నేటి శుభోదయ:మంథని పరిధిలోని గంగాపురి గ్రామంలో శుక్రవారం ఉదయం వృద్ధురాలైన తాటి శాంతమ్మ (80)పై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితులు నెలకొన్నాయి. శాంతమ్మ తన ఇంటి పనిలో ఉన్న సమయంలో కోతులు ఒక్కసారి మూకుమ్మడి దాడి చేయడంతో లబోదిబోమంటూ అరవడంతో ఇంటి పక్కన ఉన్న వారు కర్ర తీసుకొని రావడంతో శాంతమ్మ ప్రాణాలు దక్కాయి. ఆ దాడిలో శాంతమ్మ కాలి పిక్క కండగా పీకేసి గాయపరిచాయి. ప్రజలు ప్రతినిత్యం ఎదుర్కొంటున్న కోతుల బెడదను శాశ్వతంగా నిర్మూలిస్తామని వాగ్దానం చేసిన మున్సిపల్ పాలకవర్గం తూతూ మంత్రంగా మొదట కొన్ని కోతులను వదిలేసి చేతులు దులుపుకున్నారని ప్రజల నుండి విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. మునిసిపాలిటీ పాలకవర్గం చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో రోజురోజుకు తీవ్రతరం అవుతుంది. పత్రికల్లో మునిసిపాలిటీ పాలకవర్గం వచ్చిన కొత్తలో బోన్లు ఏర్పాటు చేసి కోతుల నివారణకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నారు. తాత్కాలికంగా రెండు మూడు వార్డుల్లో కోతుల బోన్లు పెట్టి కోతులను పట్టేశామని చెప్పుకున్నారు. బోన్లలో బంధించిన కోతులను మంచిర్యాల జిల్లా జన్నారం అడవుల్లో వదిలేస్తున్నామని తెలిపారు. ఆ సందర్భంలో కోతులను పట్టడానికి ఉద్యోగులను నియమిస్తున్నామని నిరంతర ప్రక్రియగా వారు కోతులను పట్టి వదిలివేస్తుంటారని మున్సిపల్ పాలకవర్గం వారు ప్రకటించడంతో ప్రజలు ఎంతో సంతోషించారు. కానీ కోతులు పట్టే పనిని గాలికి వదిలేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా మంథని మునిసిపాలిటీ పాలకవర్గం చొరవ తీసుకొని కోతులను పట్టి దూరపు అడవుల్లో వదిలేయాలని మంథని ప్రజలు కోరుచున్నారు. అనతి కాలంలోనే కోతుల బెడద నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కార్మికుల కనీస వేతనం 26వేలకు పెంచాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కార్మికుల వేతనాలను సవరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిది: తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని,నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలను సవరించి పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను కోరారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రకటన విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుకూలంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని ప్రభుత్వం ను కోరారు.పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డాక్టర్ అట్రాయిడ్ ఫార్ముల ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన జీతాలు దేనికి సరిపోదని విమర్శించారు.గతం కంటే వేతనం తగ్గుతున్నదని అన్నారు.పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26వేలు సవరించి పెంచాలని అన్నారు.

# వడదెబ్బ ఎఫెక్ట్.. తెలంగాణ వ్యాప్తంగా 22 మంది మృతి




వరంగల్ ప్రతినిధి : మే 22 (నేటి శుభోదయ)తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది.రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు.కాగా, రాష్ట్రవ్యాప్తంగా నిన్న ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్ నియామకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మై 22,( నేటి శుభోదయ),భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణ బలోపేతంలో భాగంగా, భద్రాచలం పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు కుంజా సంతోష్‌ను బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కుమారుడైన కుంజా సంతోష్, గత తొమ్మిది సంవత్సరాలుగా బీజేపీలో చురుకుగా పనిచేస్తూ సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో విశేష పాత్ర పోషిస్తున్నారు. 2017లో బీజేపీలో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా, భద్రాచలం బీజేపీ మీడియా ఇంచార్జ్‌గా, అనంతరం ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు.ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వచ్చిన బాధ్యతను కేవలం పార్టీ పదవిగా కాకుండా గిరిజన సమస్యలను రాష్ట్ర స్థాయిలో బలంగా వినిపించే అవకాశంగా తీసుకుంటానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రవాణా, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలో విలీనం చేసే అంశంపై కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గుత్తికోయల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ హోదా కల్పించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.ఇప్పటి వరకు స్థానిక స్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేశామని, ఇకపై రాష్ట్ర స్థాయిలో భద్రాచలం మరియు గిరిజన ప్రాంతాల గొంతుకగా పనిచేస్తానని తెలిపారు.


BHARATIYA JANATA PARTY- TELANGANA
Dr.ShyamprasadMukherjiBhavan, Kattelamandi, HYD-500 001
Date: 22.05.20

Press Release

S.T. Morcha State Committee

As instructed by Sri N. Ramchander Rao, Ex.MLC, BJP State President, the S.T. Morcha State Office Bearers and State Executive Members are hereby announced.

| # | Designation | Name | District |
|---|---|---|---|
| 1 | Vice President | Dr. Billoji Naiak | Nizamabad |
| 2 | Vice President | Mohan Rathod (Retd. IRS) | Adilabad |
| 3 | Vice President | Bhukya Shyamsunder | Khammam |
| 4 | Vice President | Hanmanthu Naik | Ranga Reddy Urban |
| 5 | Vice President | Bhukya Naresh | Yadadri Bhongir |
| 6 | Vice President | Kudimetha Thirupathi | Komarambhim Asifabad |
| 7 | General Secretary | Banavath Sailal Naik | Nagar Kurnool |
| 8 | General Secretary | Kunja Santhosh Kumar | Bhadradri Kothagudem |
| 9 | Secretary | Bhukya Ravi Naik | Bhadradri Kothagudem |
| 10 | Secretary | Rupavath Mahesh, (OU) | Mahankali Secunderabad |
| 11 | Secretary | Banoth Prabhas Naik | Mahabubabad |
| 12 | Secretary | Anusha Naik Banoth | Suryapet |
| 13 | Secretary | Munavath Pandu | Ranga Reddy Rural |
| 14 | Secretary | Guguloth Srikanth | Karimnagar |
| 15 | Treasurer | C.S. Madhusudhan | Hyderabad Central |
| 16 | Media Convenor | Ganesh Modi | Nagar Kurnool |
| 17 | Media Co-Convenor | Banoth Jyothi | Hyderabad Central |
| 18 | Social Media Convenor | Jarpulavath Vishal Naik | Bhagyanagar Malakpet |
| 19 | Social Media Co-Convenor | Kethavath Surender | Mahabubnagar |
| 20 | IT Convenor | Vaibhav Islavath | Nagar Kurnool |
| 21 | IT Co-Convenor | Shiva Naik | Mahabubnagar |
| 22 | Office Secretary | Barmavath Ramesh | Hyderabad Central |
| 23 | Office Jt.Secretary | Padithya Naik | Medchal Urban |
| 24 | Tour & Monitoring Convenor | Tambala Ravi | Bhadradri Kothagudem |
| 25 | Tour & Monitoring Co-Convenor | Bhuvaneswari | Ranga Reddy Urban |

# నగర రూపురేఖలను మార్చేందుకు కేంద్రం కట్టుబడి ఉంది. గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి : మే 22 (నేటి శుభోదయ)కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యుసిఎఫ్) కింద గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ) ఆధునికీకరణ ప్రాజెక్టుకు రూ. 4,674.6 కోట్లు మంజూరు చేస్తూ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలపడంపై వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ త్రినగరాల (వరంగల్-హనుమకొండ-కాజీపేట) ప్రజల దశాబ్దాల కల అయిన భూగర్భ డ్రైనేజీ సమస్యకు ఈ నిధులతో శాశ్వత పరిష్కారం లభించబోతోందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ...తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ ఈ భారీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం రూ. 1,168.65 కోట్ల భారీ గ్రాంటును నేరుగా సమకూర్చడమే కాకుండా, జర్మన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (కేఫ్డబ్ల్యు) ద్వారా రూ. 2,337.30 కోట్ల రుణ సదుపాయాన్ని కూడా ఖరారు చేసింది. ఇది వరంగల్ ప్రజలపై నరేంద్ర మోదీ కి ఉన్న ప్రత్యేక ప్రేమాభిమానాలకు నిదర్శనం అన్నారు.గతంలో స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా వరంగల్ అభివృద్ధికి వందలాది కోట్లు అందించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి మొత్తం రూ. 5,681 కోట్ల విలువైన మెగా ప్రాజెక్టులను మంజూరు చేసిందని రవికుమార్ గుర్తుచేశారు. వరంగల్ నగర భవిష్యత్తుకు వెన్నెముకగా నిలిచే ఈ చారిత్రాత్మక నిర్ణయానికి అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వరంగల్ నగర ప్రజల తరఫున బిజెపి శ్రేణులు ధన్యవాదాలు తెలిపారు.

# ఒకనాటి కమ్యూనిస్టు కోటలకు బీటలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఒకనాడు ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులు అడ్డాగా పేర్కొంది. కొన్ని దశాబ్దాల పాటు ఖమ్మం మున్సిపాలిటీ తన ఏలుబడిలో కూడా కొనసాగించింది. నిస్వార్థ సేవా తత్పరుదుని గర్వి పరిపాలనాదక్షుడు సిపిఎం ప్రముఖ నాయకులు చిర్రావూరి లక్ష్మీనరసయ్య ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికై సిపిఎం ప్రాబల్యాన్ని కొనసాగించారు. సుమారు 2014 వరకు సిపిఎం హవా కొనసాగింది. అనేక మంది సిపిఎం పార్టీ చైర్మన్ గా కొనసాగారు. కాలక్రమేనా తగ్గి నగర కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ వంటి పార్టీ తొలిసారిగా కార్పొరేషన్ పదవిని చేపట్టింది. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాపర్తి రంగారావు కమ్యూనిస్టు పాలన అడ్డ కట్ట వేసి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కొన్ని సీట్లకే పరిమితమయ్యారు. తదనంతరం మారిన పరిస్థితులు దృష్ట్యా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ హయాంలో నగర కార్పొరేషన్ మేయర్ గా కొనసాగారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రాబల్యం ఉన్నప్పుడు అందులో ఉండి తిరిగి కాంగ్రెస్ అధికారం అధికారంలోకి రాగానే అందులోకి మారిపోయారు. బిఆర్ఎస్ ప్రాబల్యం ఉన్నప్పుడు పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర కృషి చేసి నగర కార్పొరేషన్ గెలుపుకు కృషి చేశారు . తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తుమ్మల నాగేశ్వరరావు చక్రం తిప్పి తన ప్రాబల్యాన్ని చాటుకున్నారు. గతంలో సైతం తెలుగుదేశం పాలన ఏలుబడిలో ఉన్నప్పుడు టిడిపి సైతం కొన్ని సీట్లను కైవసం చేసుకుంది. అలాగే గతంలో సిపిఐ సైతం కొన్ని సీట్లను గెలుచుకుంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వలసలు వెళ్లడం జరుగుతుంది. గెలిచిన కార్పొరేటర్ సైతం పార్టీని పక్కనపెట్టి కొందరు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లి పదవులు అనుభవిస్తున్నారు. కష్ట కాలంలో పార్టీ మారకుండా ఉన్న కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కార్పొరేషన్ పదవులను ప్రధానమైన పార్టీ పదవులను పొందారు. కొన్ని పార్టీలు స్థానికంగా బలంగా క్యాడర్ ఉన్న వారిని సరైన మార్గంలో నడిపించే నాయకుడు లేకపోవడం వల్ల స్తబ్దతగా ఉండటం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ గతంలో కమ్యూనిస్టుల హవా కొనసాగింది. నేడు ఆ పరిస్థితి భిన్నంగా ఉందని చెప్పవచ్చు. ఎన్నికల నోటిఫికేషన్ తప్ప ఎవరు ఏ పార్టీలో ఉంటారు తెలియని అయోమయ పరిస్థితి ఉంది. ఇది రానున్న ఖమ్మం నగర కార్పొరేషన్ అంచనాలను ఇప్పుడు నిర్ధారించలేని పరిస్థితి. పార్టీలు వారి వారి కేడర్ కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

# ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



భద్రాచలం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సిఏ) ఆధ్వర్యంలో భద్రాచలం కాలేజీ గ్రౌండ్‌లోని చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ వద్ద ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరం ఈనెల 24 నుంచి, నిర్వహిస్తున్నట్లు హెచ్ సి ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్రటరీ చెరుకూరి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి నాణ్యమైన క్రికెట్ శిక్షణ అందించడం ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.భద్రాచలంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్‌లో కోచ్‌లు చరణ్ తేజ, రవితేజ, శ్రీకాంత్, శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. చిన్నారులు, యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రికెట్‌లో మెరుగైన నైపుణ్యాలు సాధించాలని చెరుకూరి వెంకట్ కోరారు.

# ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించండి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు**

**- బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలు వెంటనే సమర్పించాలి**

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల



చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓలు కనీసం మూడు సార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత , కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే



సమర్పించాలని అన్నారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం-8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం పూర్తిగా ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించు కోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు లేదా విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేశాలకు కలెక్టర్ వివరంగా నివృత్తి చేశారు. రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల సంబంధిత శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ వంతంగా క్రీడా పోటీలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం ఆదేశాల మేరకు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఖమ్మం డిపోలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలలో వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పురుషుల షటిల్ డబుల్స్ పోటీలలో జే ఎం రావు -- వెంకటేష్ ఖమ్మం డిపో టీమ్ మొదటి బహుమతి సాధించగా, గాంధీ -- సంపత్ కుమార్ ఖమ్మం డిపో టీమ్ రెండవ బహుమతి అందుకున్నారు. మహిళా షటిల్స్ సింగిల్స్ లో సాహిక కొత్తగూడెం డిపో డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ మొదటి బహుమతి పొందారు.గౌతమి ఖమ్మం డిపోసిట మేనేజర్ ద్వితీయ బహుమతి పొందారు. పురుషుల రన్నింగ్ పోటీలలో ఎస్ ఎన్ ఎం రావు సత్తుపల్లి డిపో మొదటి బహుమతి, రవితేజ సత్తుపల్లి డిపో రెండవ బహుమతి, వెంకటేష్ ఖమ్మం మూడవ బహుమతి పొందారు. మహిళల రన్నింగ్ పోటీలలో ఉషారాణి ఖమ్మం డిపో మొదటి బహుమతి, సుజాత ఖమ్మం డిపో రెండవ బహుమతి,బేబీ ఖమ్మం డిపో మూడవ బహుమతి అందుకున్నారు.మహిళల మ్యూజికల్ చైర్స్ పోటీలో ఉషారాణి ఖమ్మం డిపో మొదటి బహుమతి సాధించారు. విజేతలకు అధికారులు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఐక్యత, క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదప డతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం జిల్లా డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, రీజినల్ పర్సనల్ ఆఫీసర్ శ్యామల దేవి, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, సెక్యూరిటీ ఆఫీసర్ భాస్కర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

